


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 189 • పేజీలు : 8 • సోమవారం 1 ఏప్రిల్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


- బటన్ నొక్కింది ఎంత.. ప్రజాధనం బొక్కింది ఎంత..?
- మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఎన్డీయే ప్రభుత్వం రావాలి
- ఈ ఎన్నికల్లో వైకాపా చిత్తుగా ఓడిపోవడం ఖాయం
- మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా..
- లక్ష కోట్ల అప్పు ఎవరు కడతారు?
- మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట
- సంపద సృష్టిస్తాం, ఆదాయం పెంచుతాం..
- అప్పులు తెచ్చే ముఖ్యమంత్రి కావాలా? సంపద సృష్టించే ముఖ్యమంత్రి కావాలా?



# కూటమిదే అధికారం

మార్కాపురం ప్రజాగళం సభలో తెదేపా అధినేత చంద్రబాబు

**మార్కాపురం,మార్చి 31 (ఆంధ్రపత్రిక):** మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఎన్డీయే ప్రభుత్వం రావాలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజాగళం సభలకు వస్తున్న స్పందన చూస్తుంటే.. ఈ ఎన్నికల్లో వైకాపా చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. ప్రతి రోజు బటన్ నొక్కా.. బటన్ నొక్కా అని జగన్ చెబుతున్నారు. బటన్ నొక్కింది ఎంత.. ప్రజాధనం బొక్కింది ఎంత? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా అరాచకాలపై మిగతా 7లో

## రాజ్యాంగాన్ని కాపాడే ఎన్నికలు



- మోదీది 'మ్యాచ్ ఫిక్సింగ్'
- భారతదేశంలో బీజేపీ నియంత పాలన
- బీజేపీ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయకూడదు
- రాహుల్ గాంధీ విమర్శలు

**ఢిల్లీ,మార్చి 31 :** లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీ చేస్తున్న 400 లోక్‌సభ సీట్ల గెలుపు నినాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు మిగతా 7లో



# అందరూ కలిసి పనిచేయాలి

- పిఠాపురంలో నా గెలుపు చరిత్రలో నిలిచిపోవాలి
- వైకాపా కుట్రలు, కుతంత్రాలను సమర్థంగా ఎదుర్కోవాలి
- పోలింగ్ ముగిసే వరకు క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలి
- నేను రాష్ట్ర ప్రజల కోసం తగ్గాను.. బాబు చాలా అనుభవజ్ఞుడు
- అందరూ కలిసి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది
- కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది
- పార్టీ శ్రేణులకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

**పిఠాపురం,మార్చి 31 (ఆంధ్రపత్రిక):** వైకాపా కుట్రలు, కుతంత్రాలను సమర్థంగా ఎదుర్కోవాలని పార్టీ శ్రేణులకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో ఎన్డీయే కూటమి కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. పోలింగ్ మిగతా 7లో

## బిజెపికి ఓటమి ఖాయం

- ముందు 200 సీట్లు గెలవండి : మమతా బెనర్జీ



**పశ్చిమ బెంగాల్, మార్చి 31 :** ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో 400పై చీలూకు స్థానాల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీకి పశ్చిమ బెంగాల్ సీఎం, తృణముల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సవాల్ విసిరారు. కనీసం 200 లోక్‌సభ స్థానాల్లో గెలిచి చూపించాలని ఛాలెంజ్ మిగతా 7లో

## లిక్కర్ స్కాంలో ఈడి దూకుడు



**ఢిల్లీ,మార్చి 31 :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. మద్యం పాలసీ కేసుకు సంబంధించి మరిన్ని ఆధారాల్ని సేకరించేందుకు సిద్ధమైంది.ఇందులో భాగంగా సీఎం కేజ్రీవాల్ ఉపయోగించిన ఐఫోన్‌ను పరిశీలించనుంది. ఇందుకోసం ఐఫోన్ లాక్‌ను ఓపెన్ చేయించుందుకు ఈడీ అధికారులు ఐఫోన్ తయారీ సంస్థ యాపిల్ కంపెనీని మిగతా 7లో

## మోదీ అవి గుర్తు చేసుకోవాలి

- ప్రియాంక గాంధీ



**ఢిల్లీ,మార్చి 31 :** ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో జరిగిన మహా ర్యాలీలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ బీజేపీపై కీలక వ్యాఖ్యలు చేశారు. 'అధికారం శాశ్వతం కాదు, అహం ఒక్కరోజు నశించిపోతుంది' అన్న శ్రీరాముడి సందేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తు చేసుకోవాలని అన్నారు."అధికారంలో ఉన్నవారు మిగతా 7లో



## ఉద్యోగాలకు ప్రాధాన్యత ఇస్తాం..

- మైనింగ్ విభాగంపై విచారణ కమిటీ వేస్తాం...
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

7లో

## మార్కాపురంలో 'ప్రజాగళం'

ప్రజాగళంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట



**మార్కాపురం, మార్చి 31 (ఆంధ్రపత్రిక):** నేడు మార్కాపురంలోని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ప్రజాగళంలో పాల్గొన్న ఉమ్మడి పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి , మార్కా పురం శాసనసభ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి , యువ నాయ కులు మాగుంట రాఘవరెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి మిగతా 7లో

## రుణమాఫీ హామీ ఏమైంది..?



- రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేదాకా వెంటపడతాం
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

7లో

## అద్వానీకి అత్యున్నత పౌర పురస్కారం

అద్వానీకి భారతరత్న అవార్డును ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము



**ఢిల్లీ, మార్చి 31 :** రాజకీయ కురు వృద్ధుడు, బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వాణీకి భారతరత్న అవార్డును ప్రదానం చేశారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. అయితే అనారోగ్య కారణాల దృష్ట్యా ఈ అవార్డును ఆయన నివాసంలోనే ప్రదానం చేయాలని నిర్ణయించారు. ఆదివారం మిగతా 7లో

## పింఛన్ల పంపిణీపై కీలక ఉత్తర్వులు

- గ్రామ, వార్డు సచివాలయాల్లో పెన్షన్ల పంపిణీ
- పెన్షన్ల పంపిణీపై ప్రభుత్వం తాజా మార్గదర్శకాలు
- ఇంటింటికి పెన్షన్ పంపిణీ విధానం నిలిపివేత..






**అమరావతి,మార్చి 31 (ఆంధ్రపత్రిక):** గ్రామ, వార్డు సచివాలయాల్లో పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు సెర్ప్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ బదులు సచి వాలయంలో పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ మిగతా 7లో

## బాబుది మోసపూరిత రాజకీయం



- ఒక రాజకీయ పార్టీ వ్యవహరించే తీరు ఇదేనా?
- వాలంటీర్ల వ్యవస్థను దెబ్బతీయడానికి చంద్రబాబు కుట్రలు
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి,మార్చి 31 (ఆంధ్రపత్రిక):** వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు మొదటి నుంచి కక్ష కట్టారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన మిగతా 7లో

## జగన్ కొనసాగడం అవసరమా..?

- వైకాపా రాక్షస పాలనలో ప్రజలంతా బాధితులే
- ఎన్నికల ముంగిట నా బీసీ అంటూ సీఎం జగన్ అబద్ధాలు
- మద్యం నియంత్రణ అని చెప్పి.. ఏరులై పారించారు
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపైనా రూ. 2 లక్షల రుణ భారం
- భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



**అమరావతి, మార్చి 31 (ఆంధ్రపత్రిక):** వైకాపా రాక్షస పాలనలో ప్రజలంతా ప్రభుత్వ బాధితులేనని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. ఎన్నికల ముంగిట నా బీసీ అంటూ సీఎం జగన్ అబద్ధాలు మిగతా 7లో

## వాస్తవాలు మాట్లాడాలి



- తెదేపాపై వైకాపా విష ప్రచారం
- ఖజానాలో డబ్బు లేకుండా చేసి ఇప్పుడు తమపై అభాండాలు
- తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి,మార్చి 31 (ఆంధ్రపత్రిక):** పింఛన్ల పంపిణీ చేయకుండా తెదేపా అడ్డుపడుతోందంటూ వైకాపా విష ప్రచారం మిగతా 7లో



ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు


# యోగ'నాదం'

మానవాళికి మానసిక,శారీరక సౌభాగ్యాన్ని ప్రసాదించే శక్తివంతమైన యోగ మార్గం నాదోపాసన,యోగాభ్యాసం.అవి సామాజిక సామరస్యానికి కూడా గొప్ప ఉపకరణగా నిలుస్తాయి.అవి రెండూ వేరు కాదు, ఒక్కటే.ఎన్నో ఉద్వేగాలు,విద్వేషాలవిష ప్రభావాలనుమనం చూస్తూనే ఉన్నాం.సంయమనం కోల్పోయి, మానవత్వాన్ని వీడి,దానవ ప్రవృత్తితో జరుగుతున్న దమనకాండలు లోకాన్ని కుదిపేస్తున్నాయి.ఆస్తులు ధ్వంసమవుతున్నాయి. కట్టెదుటే పేగుబంధా లు తెగిపోతున్నాయి.రకరకాల ప్రభావాలు,ప్రవృత్తితో సాటిమనిషిని తోటి మనిషే చంపుకుంటున్నాడు.రణరంగం కాని చోటు భూమిపై ఎక్కడా కనిపిం చడం లేదు.ఈ దానవక్రీడలో కొందరిది స్వార్థం, కొందరిది ఆవేశం,కొందరిది అహంకారం,కొందరిది అవసరం,కొందరిది అజ్ఞానం.రోజురోజుకూ వేడెక్కి పోతున్న మానవ మనఃతాపాన్ని తగ్గించడంలో సంగీతం,యోగ ఎంతగానో ఉప'యోగ'పడతాయి.అందుకే ప్రపంచంయోగా దినోత్సవం,సంగీత ఉత్సవం కూడా జరుపుకుంటోంది.ఐక్యరాజ్యసమితి మన ప్రధాని నరేంద్రమోదీ చేసిన సూచనలను ఎంతో గౌరవంగా స్వీకరించింది కూడా.మన భరతభూమి వేదభూమి,యోగభూమి.యోగసాధన ఒకప్పుడు మన విద్యావిధానంలో ప్రధానమైన భాగంగా ఉండేది.విద్యార్ధికులే కాక, సామాన్యులు కూడావివిధ మార్గాల్లో యోగసాధన చేసేవారు,భక్తి మార్గంలో నడిచేవారు.యోగాసనాలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం,ధ్యానంనిత్య సాధనగా ఉండేవి. మేలుకు న్నప్పటి నుంచినిద్రించే వరకూ 'పాట'మన జీవనంలో భాగంగా ఉండేది. మేలుకొలుపు పాటలు, జోలపాటలు, జానప దాలు, భజనలు, కోల న్నలు, యక్షగా నాలు,వీధిభాగోతాలు, చిందులు, తప్పెట్లు,తాళాలుపల్లెల్లో ఒక ప్పుడు మార్మోగే వి."తల్లడిల్లే వేళ – తల్లిపాడే జోల –పాల కన్నా తీపి పాపా యికి.."అని మన వేటూరి అన్నట్లు, మేలుకుంటే పాట,ఏలుకుంటే పాట అన్న ట్లుగా ఉండేది. యోగ – సంగీతంసహజ సజలపాతాలుగామన జీవనంలో ప్రవేశించి ప్రవ హించి ప్రయాణించాయి.పుస్తకాన్ని మంచి స్నేహితుడితో ఎలా పోల్చే వారో, సంగీతం కూడా మనకు మంచి స్నేహితురాలు.మన భావోద్వే గాలన్నింటిలో దానికి భాగస్వామ్యం ఉంటుంది.సంగీతం మనల్ని సేద తీరుస్తుంది,బాధలను మరిపింపజేస్తుంది.మనసు పడే ఒత్తిళ్లను తగ్గించి కర్తవ్యోముఖులను చేస్తుంది,అద్భుతమైన ఆరోగ్యాన్నిస్తుంది.సంగీతం ద్వారా వ్యాధులు నయమ వుతాయని చెబుతారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ గానం విని,కోమాలో ఉన్న ఎంజిఆర్ పైకి లేచి,ఆరోగ్యంతో జీవించారని మంగళంపల్లి స్వయంగా చెప్పగా మనం అనేకసార్లు విన్నాం.సంగీతం ద్వారా రాళ్లు కరిగాయని, వర్షం కురిసిందని చదువుకున్నాం. రాళ్లంటే కేవలం రాళ్లు కాదు,రాళ్ల వంటి మనసులు కరిగి మనిషిగా మారడంగానూ అన్వయించుకోవచ్చు.యోగ సాధన ద్వారా అచంచలమైన ఏకాగ్రత,తద్వారా అమోఘమైన జ్ఞాపకశక్తి, అమూల్యమైన జ్ఞానం కలుగుతాయని పూర్వ పురుషుల జీవితాలు చెబుతూనే ఉన్నాయి. వేదజ్ఞానం అలా సంపాయించు కున్నదే.సకల విద్యాసము పార్జనఅలా జరిగిందే.'అవధానవిద్య' అక్కడ నుంచి పుట్టిందే.గురువు విద్యను బోధిస్తూ ఉంటే ఏకాగ్రతగా వినడం,విన్న దానిని మనసులో ధరించుకోవడం, ధరించుకున్న దానినివల్లె వేసుకోవ డం,మళ్ళీ తిరిగి అప్పజెప్పడం...అదే! ఒకప్పటి మన విద్యాభ్యాసం. రాసు కోవడం,చూసుకోవడం,చదువుకోవడం అనే ప్రసక్తే లేదు. మనసులోనే అన్నింటినీనిక్షిప్తం చేసుకోవడమేఅప్పటి మార్గం.అదే మానసిక యోగ సాధనం.అటువంటి అభ్యాసం వల్లమనిషి మెదడు చాలా చురుకుగా ఉండేది, పాదరసంలా పనిచేసేది. ముందుయుగం దూతలు,పావన నవజీవన బృందావన నిర్మాతలైన యువకులు పుట్టుకొచ్చే వారు.మరిప్పుడో! "కొంత మంది కుర్రవాళ్లుపుట్టుకతో వృద్ధులు" అన్న శ్రీశ్రీ కవితా పంక్తులు గుర్తుకు తెస్తున్నారు.జీవనశైలిని మార్చుకోండి –ఆరోగ్యం బాగుపడుతుందని వైద్యులు నేడు ఘోషిస్తున్నారు. నేటికాలంలో వచ్చేచాలా వ్యాధులకు అనారోగ్యమైన జీవనవిధానమే ముఖ్య కారణమని మనం తరచూ వింటున్నాం.మన జీవనంలో యోగ,సంగీతాలను తప్పనిసరి భాగస్వా మ్యులుగా చేర్చుకుంటే జీవితసర్వస్వం ఆరోగ్యంగా మారిపోతుందని గుర్తెరిగితే సరిపోతుంది.మంచి ఆలోచనలు కలిగినప్పుడు మంచి రసాయ నాలు,ఎంజైమ్స్ ఊరుతాయ నిమానసిక శాస్త్రవేత్తలు,వైద్యశాస్త్రవేత్తలు చెబు తూనే ఉన్నారు.సంగీతానికి భాష లేదు,అది విశ్వజనీనం.నాదయోగమే సంగీ తం.మానసిక,భౌతిక సాధనే యోగాభ్యాసం.సంగీతాన్ని దైవభాషగా చెబుతారు.సంగీతంతో భాషిస్తే దైవం మనిషికి దగ్గరావుతారని అంటారు. అందుకే మన వాగ్గేయకారులంతా సంగీత,సాహిత్యాలనుసంయోగం చేశారు. సమలంకృతంగా,సమభూషితంగా వాక్కు,సంగీతాలను సమన్వయం చేసుకున్నారు.'ఓం'కార సాధన యోగా భ్యాసంలో భాగమే.సంగీతాన్ని అభ్యసిం చేవారు కూడా తమ సాధనను 'ఓంకారం'తో శ్రీకారం చుడ తారు.ఆరోగ్యకర జీవన విధానానికి ఉఛ్వాస, నిశ్వాసల వంటిసంగీతం – యోగ సాధనల అభ్యాసాన్ని పెంచుకుంటూ వెళ్ళడమే పరమపథ సోపానం.ఈ రెండు విద్యలకు సంబంధించిన శిక్షణా కేంద్రాలను పెంచా ల్సిన బాధ్యత ప్రభు త్వాలది.గురువుల కొరత చాలా ఉంది.ఈ మార్గాలను ప్రధాన వృత్తులుగా ఎంచుకునేవారి సంఖ్య పెరగాలి. రాశి,వాసి పెరగాలంటే ప్రోత్సాహం పెరగాలి.ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరగాలి.ఈ వృత్తిలో స్వయంసమృద్ధిగా జీవించే ఆర్థికపటుత్వం పెరగాలి. ప్రభుత్వాలతో పాటుకార్పొరేట్ సంస్థలు,సంపన్నులుఈ బాధ్యతను తలకెత్తుకోవాలి.భారత ప్రభుత్వం తాజాగా చేపట్టిన 'నవీన విద్యావిధానం' లోయోగ, సంగీత విద్యలకుసముచిత స్థానం దక్కుతుందని ఆశిద్దాం.

# బహుముఖి ప్రజ్ఞాశాలి పాతూరి రాజగోపాల నాయుడు



శాసనసభ్యునిగా పోటీ చేయటంతో ఆయన రాజకీయ జీవితం మొదలైంది. శాసనసభ్యునిగా వరుస విజయాలు సాధించారు. శాసన మండలి సభ్యునిగా నియమితులయ్యారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా విజయభేరి మ్రోగించారు. వారి కుమార్తె నాల్గు పర్యాయాలు యం.యల్.ఎ.గా గెలుపొందారు. వారి మనుమడు రెండు సార్లు పార్లమెంటు సభ్యునిగా ఘన విజయం సాధించారు. వారి బంధువులు సైతం రాజకీయాల్లో రాణించారు. ప్రజాసేవకులుగా గుర్తింపు పొందారు. పలుమార్లు అరెస్టయ్యారు. జైలు జీవితం గడిపారు. "రాయలసీమ గాంధీ"గా గుర్తింపు పొందారు పాతూరి రాజగోపాల నాయుడు.పాతూరి రాజగోపాల నాయుడు 1920 ఏప్రిల్ 5న జన్మించారు. చిత్తూరు జిల్లాలోని దిగువమఘం అనే చిన్న పల్లెటూరు వీరి జన్మస్థలం. తల్లి లక్ష్మమ్మ, తండ్రి శ్రీనివాసులు నాయుడు. రాజగోపాల నాయుడి ప్రాథమిక విద్య పుట్టిన ఊరిలోనే ఎయిడెడ్ పాఠశాలలో జరిగింది. మాధ్యమిక విద్య చిత్తూరులో జిల్లా బోర్డు హైస్కూలులో పూర్తి చేశారు. ఉన్నత విద్య నిమిత్తం అనంతపురంలోని ప్రభుత్వ కళాశాలలో చేరారు. 1942 నాటికి డిగ్రీ పట్టా అందుకున్నారు. కళాశాల చదువు ప్రారంభించినప్పటి నుంచి రాజకీయాల వైపు మొగ్గు చూపారు. ప్రజాసేవ కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనేవారు. స్వంతంగా కొన్ని ప్రజాహిత సంస్థలను రూపొందించి జన్మస్థలమైన దిగువమఘం గ్రామంలోను, చుట్టుప్రక్కల గ్రామాల్లోను సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. గుంటూరు జిల్లా నిడుబ్రోలులో జరిగిన ఒక రైతు సమాఖ్య సమావేశంలో పాల్గొనటానికి వచ్చినప్పుడు ఆచార్య యన్.జి. రంగాతో పరిచయమైంది. అది జీవితాంతం కొనసాగింది. రాజగోపాలనాయుడికి 1945లో కూతురు, అరుణకుమారి జన్మించింది. 1947లో వారి సతీమణి అమరావతమ్మ మరణించింది.1946లో శివగిరిలో రైతాంగ విద్యాలయం ప్రారంభించారు. 'నాగేలు' పేరుతో ఒక రాత పత్రికను కూడా ప్రారంభించారు. 1947 నాటికి శివగిరి ఆశ్రమంలోని సన్యాసులతో అనుబంధం ఏర్పడింది. ఎక్కువగా అలసిపోకుండా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. దిగువమఘంలో నాటకాలు ప్రదర్శిస్తుండేవారు. వారు ప్రదర్శించిన రంగస్థల నాటకాలలో 'సరసిని' మంచి గుర్తింపు పొందింది. అరిగొండలో హైస్కూలు ఏర్పాటు కోసం స్థలాన్ని సేకరించారు. 1952లో సార్వత్రిక ఎన్నికలు జరగటం, ఆచార్య యన్.జి. రంగాకు అండగా నిలవటం జరిగింది.1953లో చిత్తూరు జిల్లా కళాపరిషత్తును స్థాపించి వారం రోజుల పాటు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అరిగొండలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కూడా ఆ కాలంలోనే జరిగింది. బాలల కోసం 'బాలానంద' సంఘాలు ఏర్పాటు చేశారు. 1955 నాటికి శాసనసభ ఎన్నికలు తరుముకు వచ్చాయి. యన్.జి. రంగా సూచన మేరకు చిత్తూరు జిల్లాలోని తవనంపల్లె నియోజకవర్గం నుంచి కె.యల్.పి. (కృషీకార్ లోక్ పార్టీ) అభ్యర్థిగా పోటీ చేసి, స్వతంత్ర అభ్యర్థి నరసింహారెడ్డిని ఓడించారు. ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని అరెస్టయ్యారు. 1956లో భారత్ సేవక్ సమాజ్ జిల్లా ఆర్గనైజరుగా నియమితులయ్యారు. తిరుత్తణిలో రాజకీయ పాఠశాల ప్రారంభించారు. అరగొండ–చిత్తూరుల మధ్య రోడ్డు వేయించటానికి అమితంగా కృషి సల్పారు. 1956లోనే చిత్తూరులో చక్కర కర్మాగారం ఏర్పాటుకు సహకారం అందించారు. 1962 నాటికి మళ్ళీ ఎన్నికలు జరిగాయి. ఈసారి కూడా తవనంపల్లె నుంచే స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, కాంగ్రెసు అభ్యర్థి కె.యన్. రెడ్డిని ఓడించారు. 1964 ఉపఎన్నికలో యన్.జి. రంగా చిత్తూరు నుంచి పార్లమెంటు సభ్యునిగా పోటీ చేయగా వారి విజయం కోసం రాజగోపాల నాయుడు అహర్నిశలూ శ్రమించారు. ఆయన్ను గెలిపించారు. తవనంపల్లె నుంచి యం.యల్.ఎ.గా గెలిచిన వ్యవధి 1967లో ముగిసింది. (తవనంపల్లె 1955, 1962ల్లో కొనసాగి, ఆ తర్వాత రద్దయింది)

1967 తర్వాత పోటీ చేయటానికి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఖాళీ లేకపోవటంతో 1970లో పాతూరి రాజగోపాల నాయుడు శాసనమండలి సభ్యునిగా నియామితులై సేవలందించారు.1977 నాటికి పార్లమెంటు వైపు దృష్టి సారించారు. చిత్తూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి, బి.యల్.డి. అభ్యర్థి యన్.పి. చెంగల్రాయుడుని ఓడించారు. అయితే, ఈసారి పోటీ చేసి నిలబడింది కాంగ్రెసు టికెట్టుపైన కావటం విశేషం. ఎన్నికల పూర్తి కాలం ముగియకుండా 1980లోనే ఎన్నికలు వచ్చేశాయి. ఈసారి కూడా చిత్తూరు నుంచే కాంగ్రెసు(ఐ) అభ్యర్థిగా పోటీ చేసి, జనతా పార్టీ అభ్యర్థిగా రంగంలో వున్న చెంగల్రాయుడిని ఓడించారు. వీరి ఏకైక సంతానం అరుణకుమారి వివాహం గల్లా రామచంద్ర నాయుడితో జరిగింది. 1989 నాటికి ఆమె రాజకీయాల్లో గుర్తింపు పొందింది. చిత్తూరు జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యన్.ఆర్.జె. నాయుడిని స్వల్ప తేడాతో ఓడించారు. 1994లో పరాభవం మూటగట్టుకున్న అరుణకుమారి, 1999, 2004, 2009ల్లో టి.డి.పి. అభ్యర్థులను ఓడించారు. ఆమె తనయుడు గల్లా జయదేవ్ కూడా రాజకీయాలనే వారసత్వంగా అందుకున్నారు. అయితే చిత్తూరు జిల్లాను వదిలి, గుంటూరు జిల్లాకు వచ్చి, గుం టూరు నుంచే 2014, 2019లో టి.డి.పి. అభ్యర్థిగా పోటీ చేసిన రెండు పర్యాయాలు వై.సి.పి. అభ్యర్థులను ఓడించి రికార్డు సృష్టిం చారు. సేవా కార్యక్రమాల్లో కొనసాగే రాజగోపాల నాయుడు మంచి రచయితగా కూడా గుర్తింపు పొందారు. 'ఛత్రపతి శివాజి', 'రామానుజం', 'కురుక్షేత్రం', 'సారాసీసా' (నాటకం), 'కూలోళ్లు', 'తమసోమా', 'చంద్రగిరి దుర్గం', 'ఓరుగల్లు పీఠం', 'అనార్కలి', 'జేజవ్వ' (నవల) లాంటి స్వీయ రచనలతో పాటు 'యమ' అనే అనువాద కావ్యం కూడా అందించారు. 'ప్రతిజ్ఞ' (నవల), 'నేతాజీ' (నవల), 'జ్ఞానపథం' (కావ్యము), 'భాగ్యనగరం' (కావ్యము), 'కలశజలాలు' (నాటకం), 'తథాగతుడు' (బుద్ధుని గాథ), 'త్యాగభూమి' (పిల్లల కథలు). వీరిని చాలామంది 'రాజన్న' అని పిలిచేవారు. ఆయన మానవతావాదిగా, సేవాపరాయణుడిగా, విజ్ఞానఖనిగా, అజాతశత్రువుగా గుర్తింపు పొందారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అనిపించుకున్నారు. 'రాయలసీమ గాంధీ'గా కీర్తింపబడ్డారు. రాజకీయాలకై పాకులాడకుండా ప్రజా సంక్షేమం కోసం తపించి, పరితపించిన రాజగోపాల నాయుడు 1997 అక్టోబరు 21న కన్నుమూశారు.

దాసరి ఆళ్వారస్వామి

# ఆధునిక శరీర ధర్మశాస్త్ర పితామహుడు విలియం హార్వే

శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతి గురించి చాలా కాలం క్రితమే పరిశోధించి, భావి వైద్యులకు అపూర్వ విజ్ఞానాన్ని అందించిన గొప్ప శాస్త్రవేత్త విలియం హార్వే. మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్రబద్ధంగా అందజేసిన ఘనత విల్లియం హార్వేకు దక్కుతుంది. శరీరం ద్వారా రక్త ప్రసరణను కనుగొన్న మొదటి పరిశోధకుడు. శరీరంలో రక్త ప్రసరణను సరిగ్గా వివరించి, విలియం హార్వే, ధమనులు మరియు సిరలు పూర్తి సర్క్యూట్ ను ఏర్పరుస్తాయని చూపించాడు. సర్క్యూట్ గుండె వద్ద మొదలై గుండెకు తిరిగి వెళుతుందని అపూర్వ పరిశోధనల ఫలితాలను రుజువు పరిచాడు.మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండెకు, రక్త ప్రసరణ వ్యవస్థ కు సంబం ధించి లోతుగా అధ్యయనం చేసిన క్రమంలో గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టు కుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు.విలియం హార్వే (ఏప్రిల్ 1, 1578 – జూన్ 3, 1657) ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకు డయ్యాడు. నేడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుండో చెప్పగలుగు తున్నారు. అదే 16 వ శతాబ్దం వరకు గుండె గురించి దేవునికి తప్ప మానవ మాత్రులకు ఏమీ తెలియదు అని భావించే వారు.విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్‌స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హరోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం చేశాడు. 1602 లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చుకొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొందగలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితు డయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నులు ఎవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసు కోడానికి పరిశోధకుడిగా మారాడు. గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలు దేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఆయనలో బయలు దేరింది.1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ లో ఆయన లెక్చరర్ గా నియమింప బడ్డాడు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయ సాగాడు. గుండె ముడుచు కోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళుతుందని తెలుసు కున్నాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయ బడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసు కున్నాడు. ఒక అర గంటలో శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకో గలిగాడు.చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయాకారంలో ప్రవహిస్తుందని తెలుసు కున్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్ప గలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు.1628 లో, 50 సంవత్సరాల వయస్సులో, హార్వే తన పరిశోధనా ఫలితాలను ప్రచురించాడు – సాధారణంగా దీనిని డి మోటో కార్డిస్ – ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అని పిలుస్తారు. ఆంగ్లంలో అనాటమికల్ స్టడీస్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ యానిమల్స్ అంటారు. ఈ ప్రచురణ వైద్య శాస్త్ర చరిత్రలో అపూర్వమైనది. పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను మళ్ళీ పరిశోధనల ద్వారానే రూఢి పరచాలనే శాస్త్రవాది హార్వే. ఈ పుస్తకం ప్రచురించిన మూడు సంవత్సరాల తరువాత హార్వే మొదటి చార్లెస్ మహారాజుకు రాజ వైద్యునిగా నియమించ



బడ్డాడు. కానీ రాజకీయ విపరిణామాల కారణంగా హార్వే లండన్ విడిచి పెట్టవలసి వచ్చింది. అప్పుడే కొంతమంది దుండగులు హార్వే ఇంటిలో లేని సమయం చూచి ఆయన నాలుగు దశాబ్దాలుగా సేకరించిన దాచుకున్న అమూల్యమైన విజ్ఞాన సంపద నంతా నాశనం చేశారు. అయినా హార్వే బాధ పడలేదు. నిరాశతో క్రుంగిపోలేదు. ప్రత్యుత్పత్తి, పిండాభివృద్ధి అంశాల మీద జీవితమంతా పరిశోధించాడు. 1651 లో "ఎక్సర్ సైజస్ ఆన్ ది జనరేషన్ ఆఫ్ ఆనిమల్స్" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకం ప్రతులు అతి త్వరిత గతిలో అమ్ముడైపోయి కొత్త చరిత్రను సృష్టించాయి. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల

# అజరామరం

అజరామరం' అన్న పదానికి నిలువెత్తు నిదర్శనంగా నిలచిన కొన్ని కళాఖండాలు ఉన్నాయి. తెలుగు చిత్రసీమలో 'అజరామర చిత్రం' అంటే 1963లో రూపొందిన 'లవకుశ' తరువాతే ఏదైనా అనేవారు ఎందరో ఉన్నా రు. తెలుగువారి తొలి రంగుల చిత్రంగా తెరకెక్కిన 'లవకుశ' 1963 మార్చి 29న విడుదలయింది. నభూతో నభవిష్యత్ అనదగ్గ విజయం సాధించింది. అరవై ఏళ్ళు దాటుతూవుతూ ఉన్నా, ఆ సినిమాను అధిగమించిన మరో పౌరా ణికం మనకు కానరాదు. అలాగే ఈ చిత్రం దక్షిణాదిన కోటి రూపాయలు వసూలు చేసిన తొలిచిత్రంగా చరిత్ర సృష్టించింది. అరవై ఏళ్ళ నాటి ఈ వసూళ్ళను ఇప్పటి లెక్కలతో సవరిస్తే కనీసం రెండు వేల కోట్ల రూపాయలు అని ట్రేడ్ పండిట్స్ అంటున్నారు. అంటే ఇప్పటి వెయ్యికోట్ల సినిమాల కంటే మిన్న అన్నమాట! పైగా ఈ చిత్రం వసూళ్ళు దక్షిణాదికే పరిమితం. ఇప్పటిలా ప్రపంచవ్యాప్తంగా దక్షిణాది సినిమాలు విడుదలయ్యే రోజులు కావవి! ఇక 'లవకుశ'లోని పాత్రల కోసమే ఆయా నటీనటులు జన్మించారా అనిపిస్తుంది. సంగీత సాహిత్యాలు జోడుగుర్రాల్లా సాగాయి. మరపురాని మరచిపోలేని పద్యాలు, పాటలతో తెలుగు వారిని 'లవకుశ'అలరించింది. ప్రముఖ దర్శకులు సి.పుల్లయ్య, ఆయన తనయుడు సి.యస్.రావు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. లలితా శివజ్యోతి ఫిలిమ్స్‌లి పతాకంపై ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో ఏ.శంకరరెడ్డి నిర్మించారు.వాల్మీకీ వ్రాసిన రామాయణం శ్రీరామ పట్టాభిషేకంతో సంపూర్ణమవుతుంది. తదుపరి భవభూతి రాసిన 'ఉత్తర రామాయణం' నాటకం ప్రసిద్ధం కాగా, ఆపై పలు గాథలు వెలుగు చూశాయి.'ఉత్తర రామాయణం'లోని సీతారాముల సంతానం లవకుశుల వీరగాథను పలు భాషల్లో పలు విధాలా శ్లాఘించారు. వాటిని ఆధారం చేసుకొని ఈ కథ రూపొందింది. శ్రీరామపట్టాభిషేకం తరువాత రాముడు జనరంజకంగా పాలన చేస్తానని తన ప్రజలకు వాగ్దానం చేస్తాడు. తన పాలనలో ప్రజలు ఏలాంటి కష్టాల పాలు కారాదని నిర్ణయించి, రామచంద్రుడు వేగులను నియమిస్తాడు. తనపైనా, తన పాలనపైనా ప్రశంసలు కాదు, విమర్శలు ఉన్నా వినిపించాలనీ చెబుతాడు రాముడు.అది ఎంతటి కష్టతరమైనదైనా సరే తనకు విన్నవించాలనీ వేగులకు సూచిస్తాడు. సీతారాముల సంసారం సుఖంగా సాగుతూ ఉంటుంది. సీతమ్మ గర్భవతి. ఆ సమయంలో రామాయణగాథను వివరించే చిత్రపటాలను చూస్తుంది. మళ్ళీ వనాలకు ఏగి ఆ ప్రశాంతవాతావరణంలో సేదతీరాలని భావిస్తుంది. ఆ విషయాన్ని శ్రీరామునికీ చెబుతుంది సీత. రాజ్యంలో ఓ రజకుడు తన భార్యను అనుమానించి, ఆమెను విడనాడ నిర్ణయిస్తాడు. ఎందరు చెప్పినా వినని అతడు "ఆయన యెర్రి రామచంద్రుడు కనుక ఏడాది లంకలో ఉన్నసీతను తెచ్చి ఏలుకున్నాడు ఊళ్ళోవాళ్ళందరినీ అలాగే ఏలుకోమంటాడా?" అంటూ ప్రశ్నిస్తాడు. ఈ విషయం విన్న ఓ వేగు వచ్చి, రామునికి విన్నవిస్తాడు. ఆ మాట విని చలించిపోతాడు శ్రీరాముడు.సీత మళ్ళీ వనాలకు వెళ్ళాలన్న అభిలాషను నెరవేరుస్తూ, లక్ష్మణుడిని ఆమెను వనాల్లో వదలి రమ్మంటాడు రాముడు. తమ్ముళ్ళు వారించినా, రాజారామునిగా అది తన శాసనం అని చెబుతాడు. వనంలో సీతను విడిచి, అసలు విషయం వివరి స్తాడు లక్ష్మణుడు. తన స్వామి ఆజ్ఞాపిస్తే అగ్నిలో దూకడానికీ సందేహించని తాను, ఆయన శాసిస్తే దానిని పాటించనా, ఆ విషయం తనతో ఎందుకు చెప్పలేదని విలపిస్తుంది సీత. తరువాత ఆ వనాల్లో ఆమెను చూసిన వాల్మీకి తన ఆశ్రమానికి తీసుకుపోవడం,అక్కడే సీతమ్మ కవలపిల్లలను ప్రసవించడం జరుగుతాయి. ఆ కవలలకు లవకుశులని పేర్లు. వారిద్దరూ వాల్మీకి వద్ద రామాయణం నేర్చి పాడుతూ సాగుతుంటారు. అయోధ్యకు పోయి తమ పాటలతో రాముని సైతం మెప్పిస్తారు.అయితే అక్కడ సీతమ్మ లేదని తెలుసుకొని, రాముడే ఆమెను వనాలకు పంపాడని ద్వేషిస్తారు. రామ రాజ్యంలో కాటకం వస్తుంది. నివారణగా కాంచన సీతాసమేతుడై అశ్వమేధయాగం ఆరంభిస్తాడు రాముడు. యాగాశ్వం కానలకు పోయి, వాల్మీకి ఆశ్రమ ప్రాంతం చేరుతుంది. అదే సమయంలో సీతాదేవి లలితాదేవి వ్రతం ఆరంభిస్తుంది. ఆమె పూజకోసం పూలకు కుశుడు వెళతాడు. అప్పుడు యాగాశ్వాన్ని బంధిస్తాడు లవుడు. శత్రుఘ్నుని బాణాలకు లవుడు మూర్ఛపోతాడు. ఇది తెలిసిన కుశుడు వచ్చి, యుద్ధం చేసి శత్రుఘ్నుని ఓడించి, యాగాశ్వాన్ని బంధిస్తాడు. లక్ష్మణుడు వచ్చి, అతనూ లవకుశుల చేతిలో ఓడిపోతాడు. దాంతో రఘురాముడే బయలుదేరతాడు. ఆయనతో ఆంజనేయుడు వెళతాడు. అక్కడ రామనామం జపం చేస్తూ హనుమంతుడు ఆశ్రమం ప్రవేశిస్తాడు. శ్రీరామలవకుశుల యుద్ధం సాగుతుంది. ఆశ్రమంలో పూజచేస్తున్న సీతమ్మను చూసి, హనుమ విషయం వివరిస్తాడు. సీతమ్మ పూజ ఆపి, పరుగున వచ్చి తండ్రిపై ఆయుధాలు ప్రయోగిస్తున్న బిడ్డలను వారిస్తుంది. చివరకు తమ కన్నతల్లే సీతమ్మ అని, శ్రీరాముడే తమ జనకుడనీ తెలుసుకుంటారు. లవకుశులను శ్రీరామునికి అప్పగించి, తల్లిభూదేవి గర్భంలోకి వెళుతుంది సీతమ్మ. లవకుశుల పట్టాభిషేకం చేసి, శ్రీరాముడు అవతారం చాలించి,వైకుంఠంలో శ్రీమహావిష్ణువులో లీనమవ్వడంతో కథ ముగుస్తుంది.'శ్రీరాముడు'గాయన్.టి.రామారావు, సీతమ్మగా అంజలీదేవి జీవించిన ఈ చిత్రంలో లవునిగా నాగరాజు, కుశునిగా సుబ్రహ్మణ్యం, వాల్మీకిగా చిత్తూరు నాగయ్య, లక్ష్మణునిగా కాంతారావు నటించారు. మిగిలిన పాత్రల్లో శోభన్ బాబు, సత్యనారాయణ, ధూళిపాల, శివరామ్, రేలంగి, రమణారెడ్డి, కేవీయస్ శర్మ, శాండో కృష్ణ, కన్నాంబ, యస్.వరలక్ష్మి, సూర్యకాంతం, గిరిజ, సంధ్య, లక్ష్మీప్రభ, జయంతి, వాసంతి తదితరులు అభినయించారు.

# ఓటర్లు..జర సోచాయించండ్రీ

ఎన్నికలు నగారా మ్రోగింది
రాజకీయ క్రీడ మరలా మొదలైంది..!
పకృతిని పది కాలాలపాటు కాపాడే
నిస్వార్థమైన నేతను ఎన్నుకొనే సమయం
ఆసన్నమైంది..!

క్షణానికో ముఖం మార్చగల
స్వార్థ నేతలు సభలు సమావేశాల్లో
తెగ సందడి చేసే సమయం ఆసన్నమైంది..!

నేతలు ఇంటి ముంగిట సాగిలబడి
పొర్లు దండాలు పెడతూ
అన్నిటికీ మేము ఉన్నామంటూ
హామీల వర్షంలో తడిసి ముద్ద చేసే
సమయం ఆసన్నమైంది..!

ఐదు సంవత్సరాలకో సారి
తొంగి చూస్తు
వచ్చే స్వార్థ రాజకీయ నాయక మాటల
మాంత్రికులు
వచ్చే సమయం ఆసన్నమైంది..!
పకృతిని పది కాలాలపాటు కాపాడే
నిస్వార్థమైన నేతను
ఎన్నుకొనే సమయం ఆసన్నమైంది ఓటర్లారా

మందుకి, డబ్బుకి
దాసోహం కాకుండా
భావి తరాల
భవిష్యత్తు గురించి
ఆలోచిస్తూ...
మనం వేసే ఓటు
ప్రపంచ పుటాలపై
పునాదులు అవ్వాలి .



శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి )

## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో

# అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు



**అనకాపల్లి ,మార్చి 31, ఆంధ్ర పత్రిక :** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు ఆదివారం శ్రీకాకుళం శ్రీచక్ర శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆశ్రమ పిఠాధిపతి గురువు తేజోమూర్తుల బాల భాస్కర్ శర్మ ఆయనకు ఆల యం మర్యాదలుతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి గురువుగారు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆలయ మండపములో లలిత సహస్ర నామ స్తోత్రం శ్రీ చక్రములకు కుమార్ 500 మంది మహిళల స్వహస్తములతో శ్రీ చక్రములకు కుంకుమ పూజభక్తులు నిర్వహించారు. గురువు లలితా సహస్ర పారాయణము, ఖడ్గమాల సూత్ర పారాయణం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుఫోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లికి మంచి గుర్తింపుని తీసుకువస్తా..



**అనకాపల్లి ,మార్చి 31, ఆంధ్ర పత్రిక :** తనను గెలిపిస్తే అనకాపల్లికి మంచి గుర్తింపు తీసుకు వస్తానని తెలుగుదేశం జనసేన బిజెపి అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ అన్నారు .. స్థానిక వై ఎం వి ఏ హాల్లో ఆర్యవైశ్యులతో సమావేశం ఏర్పాటు చేశా రు ..ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనకాపల్లి ప్రజలు మంచి నాయకులను ఎన్నుకుంటూ వస్తున్నారన్నారు. అందులో కొణతాల రామకృష్ణ.. దాడి వీరభద్రరావు.. పీలా గోవింద సత్యనారాయణ.. గంటా శ్రీనివాస రావు వంటి వారు ఎన్నికయ్యారు అన్నారు. అనకాపల్లికి మంచి పేరు తీసుకువచ్చార న్నారు. గతంలో వైసీపీ నుండి గెలిచిన గుడివాడ అమర్నాథ్ పరిశ్రమల శాఖ మంత్రిగా ఎన్నికై ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించాల న్నారు వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. అనకా పల్లి యువతకు తగిన ఉద్యోగాలు అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. మీరు గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు సాంప్రదా య పద్ధతుల్లో వ్యాపారాలు సాగిస్తారని అటువంటి వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు ముందుగా కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు మాజీ మంత్రి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ వైశ్యుల సహకారంతోనే మెయిన్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగిందన్నారు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ ప్రసంగించారు ముందుగా ఆర్యవైశ్యులు తమ సమస్యలను నేతలు దృష్టికి తీసుకువచ్చారు పలువురు జనసేన తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో బుద్ధ నాగ జగదీష్ ద్వారపురెడ్డి పరమేశ్వరరావు నీల బాబు ఉగ్గిన రమణమూర్తి గొంతున శ్రీనివాసరావు పూసర్ల రాజా సూరె సతీష్ వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# అమ్మవారిని కొలిచే భక్తులకు మంచి జరుగుతుంది



**నరసాపురం/మొగల్తూరు, మార్చి 31 (ఆంధ్రపత్రిక):** బండి ముత్యాలమ్మ అమ్మవారిని కొలిచే భక్తులకు అంతా మంచి జరుగుతుందని బండి ముత్యాలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కదలి మాణిక్యాలరావు అన్నారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా మొగ ల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని ఆయన దర్శించుకుని అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునే భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించేందుకు తగిన ఆదేశాలను అమలులోనికి తీసుకువచ్చామని తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధి పరిచేందుకు తగిన విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వేసవి కాలం భక్తులకు దాహార్తిని తీర్చేందుకు ఉగాది పర్వదినం నుండి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి దెందుకూరి రామకృష్ణంరాజు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ బి చర్ల గ్రామంలో మన నాయకర్



**నరసాపురం, మొగల్తూరు మార్చి 31(ఆంధ్ర పత్రిక):** నరసాపురం నియోజకవర్గం ఎల్ బి చర్ల గ్రామంలో "మన కోసం మన నాయకర్" కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీలు బల పరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్, నియో జకవర్గ టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు మరియు బీజేపీ ఇంచార్జి పులపర్తి వెంకటేశ్వర రావు. ఈ సందర్భంగా ఎల్ బి చర్ల గ్రామ ప్రజలు ముఖ్యంగా త్రాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ మరియు రోడ్లు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, కలవకొలను తాతాజీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, వాతాడి కనకరాజు, గుబ్బల మార్రాజు, అందే దొరబాబు, ఒడుగు ఏసు, వట్టిప్రోలు సతీష్, జక్కం శ్రీమన్నారాయణ, పోలిశెట్టి నళిని, కటకంశెట్టి సంజీవరావు, కటకంశెట్టి శుభకర్, పొన్నమండ చింతారావు, కొల్లాటి సూర్యప్రకాష్, కంచర్ల ఫణికర్, కంచర్ల ఫణి కుమార్, తోట వెంకటేశ్వర్లు, బైనపాలెం శివ శంకర్, కటకంశెట్టి పార్థసారథి, సీతారామయ్య, కటకంశెట్టి గోవర్ధన్, తోట విశ్వేశ్వరరావు, గుబ్బల వీరాస్వామి, పొన్నమండ సత్యనారా యణ, కొల్లాటి రాజు మరియు నియోజ కవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో

# హెడ్ కానిస్టేబుల్ మృతి



**అనకాపల్లి ,మార్చి 31, ఆంధ్ర పత్రిక :** విశాఖ పోర్ట్ ట్రస్ట్ నుంచి బొగ్గు లోడుతో ఓ లారీ గాజువాక నుంచి అనకాపల్లి వైపు వెళుతూ లంకెల పాలెం కూడలి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగి ఉన్న ద్విచక్ర వాహనం పై ఉన్న వ్యక్తిని లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ బి శ్రీనివాసరాజు చికిత్స పొందుతూ మృతి చెందారు అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాల యంలో డీసీఆర్బీలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ డి.శ్రీనివాస రాజు తీవ్ర గాయాలు కాగా, అతనిని నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ ఈరోజు మరణించారు. అతని భౌతికయాన్ని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో మార్చురీ వద్ద జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ గారు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మరణ వార్త తెలిసిన వెంటనే పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. శ్రీనివాస రాజు 1995 బ్యాచ్ కానిస్టేబుల్గా భర్తీ అయ్యారు. ఆయనకి భార్య రజిని, ఇంజనీరింగ్ చదువుతున్న కూతురు అమీ, ఇంటర్మీడియట్ చదువుతున్న కొడుకు అభిరామ్ ఉన్నారు. మాకవరపాలెం మండలం నగరం గ్రామం వీరి సొంత ఊరు. రేపు ఉదయం వారి స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించబడును.

## పేదలకు మంచి జరగడం

# ఉమ్మడి నాయకులకు ఇష్టం

**మునగపాక, మార్చి 31, ఆంధ్ర పత్రిక:** జన్మభూమి కమిటీల వల్ల పేదలకు అన్యాయం జరిగింది. కానీ వారికి తన ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా మంచి జరిగేలా దేశంలో ఎక్కడా లేనివిధంగా వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారు సీఎం వైయస్ జగన్ .కానీ ఈరోజు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమ్మడి పార్టీ అని చెప్పుకునే జనసేన బిజెపి నాయకులు కోర్టుకు వెళ్ళి వాలంటీర్ల సేవలను నిలిపివేయించడం దుర్మార్గం. దీంతో పేదలకు వృద్ధులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. దీనికి ఉమ్మడి రాజకీయ పార్టీలు నాయకులే బాధ్యత వహించాలని మండల బీసీ సెల్ అధ్యక్షులు కాండ్రేగుల జగన్ ఆరోపించారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

**ఆరోగ్య అవగాహన సదస్సులో డాక్టర్. సూర్య ప్రకాష్..**

**రాజమహేంద్రవరం, మార్చి 31 (ఆంధ్రపత్రిక):** 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ప్రముఖ సర్జన్, ఆయువు ఆసుపత్రి అధినేత డాక్టర్ కె సూర్యప్రకాష్ పేర్కొన్నారు. జవహర్ వాకర్స్ క్లబ్ రాజమండ్రి ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర





నగరలో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో ఆదివారం వాకర్స్ సభ్యులకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం సభ్యులందరికీ బిపి , షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం వాకర్స్ నీ ఉద్దేశించి డాక్టర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ 50 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరూ శారీరకంగా మానసికంగా ఎంతో దృఢంగా ఉంటారని, 50 ఏళ్లు దాటిన తర్వాత శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని అందుకని ప్రతి ఒక్కరూ ఉదయం వ్యాయామంతో పాటు మానసిక ప్రశాంతత, ఆహారపు అలవాటులను కూడా మార్చుకోవాలన్నారు. ముఖ్యంగా బ్రెయిన్ లో వచ్చే సమస్యలన్నీ ఎక్కువగా ఆలోచించడం వల్లే ఉత్పన్నమవుతాయన్నారు. వీటన్నిటిని నివారించాలి అంటే ఉదయం నడక తప్పనిసరిగా ఉండాలని అలాగే కొద్దిపాటి వ్యాయామం కూడా క్రమం తప్పకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్ల వారి వీధిలో శ్రీ నూకంబిక అమ్మవారు

# పండగ మహోత్సవం



**అనకాపల్లి ,మార్చి 31, ఆంధ్ర పత్రిక :** శ్రీ నూకాంబిక అమ్మవారి పండగ మహోత్సవ కార్యక్రమాన్ని పిళ్ళా వారి వీధి రింగ్ రోడ్డు ప్రజలు వీధిలో ఉన్న పెద్దల ఆధ్వర్యంలో పండుగను ఈరోజు ఉదయం అమ్మవారి పూజా కార్యక్రమంలో 84 వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి మాధంశెట్టి చిన్న తల్లి నీలబాబు పాల్గొని ఘటాలు నెత్తిన ధరించి అమ్మవారి కోవెలకు 63 మంది ఘటాలతో ఊరేగింపుగా బయలుదే రారని వీధి యువ నాయకుడు పిళ్ళా తారకేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా తారకేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వీధిలో ఉన్న అన్ని కుటుంబాలు కలిసి అమ్మవారి పండుగ నిర్వహించడం ఆనవాయితీ గా చేస్తున్నామని, ప్రతి కుటుంబం నుంచి ఘటాన్ని తీసుకొని ఊరేగింపుగా వెళ్లాలని అమ్మవారికి మొక్కుకోవడం జరిగిందని అలాగే అమ్మవారి సారీ ప్రతి ఇంటి నుండి తీసుకొని వచ్చారని అలాగే పండగ సందర్భంగా 1000 మందికి అన్న సమారాధన చేస్తున్నామని తారాకేష్ తెలియజేశారు. మా వీధి పెద్దలు సహాయ సహకారాలతో ఒకే మాటపై పెద్దలు ఆశీర్వాదంతో అమ్మవారి పండగ మొక్కుబడిని అమ్మ ఆశీస్సులతో దిగ్విజయంగా నిర్వహించామని తారకేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లా దుర్గానందం పిళ్ళా లోకేశ్వరరావు కాండ్రేగుల చల్లారావ్ కాండ్రేగుల అప్పారావు కోరిబిల్లి శ్రీను కాండ్రేగుల జగదీష్ లగుడు రాకేష్ యల్లపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 2వ తేదీ నుండి శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ అమ్మవారి

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు



**నరసాపురం/మొగల్తూరు మార్చి 31 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాల పల్లి శివారు వార తిప్ప గ్రామంలో ఈనెల రెండవ తేదీ మంగళవారం నుండి నాలుగవ తేదీ గురువారం వరకు శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ అమ్మవారి నూతన ఆలయ విగ్రహ శిఖర వాహన ధ్వజస్తంభ తృదినదీక్ష ప్రతిష్ట మహోత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కర్తలు నాగిడి శ్రీరాము లు-నీలావతి దంపతులు ఆదివారం తెలిపారు. బ్రహ్మశ్రీ ఎలమంచిలి సుబ్రహ్మణ్యేశ్వర శర్మ బ్రహ్మత్వ మున బ్రహ్మశ్రీ వెలవలపల్లి విజయ ప్రసాద్ శర్మ (తాటిపాక సిద్ధాంతి) ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ అమ్మవారి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రెండవ తేదీ మంగళవారం బూత బలి, యాగశాల ప్రవేశం గణపతి పూజ, మూడవ తేదీ వాస్తు పూజ వాస్తు బలి వాస్తు హోమం జలాధివాసం యాగశాల బలిహరణ మధ్యాహ్నం సాయంత్రం మూర్తి హోమం నీరాజ నం మంత్రపుష్పములు ప్రసాద వితరణ, నాలుగవ తేదీ గురువారం ఉదయం గణపతి పూజ యంత్ర నాస్యములు అమ్మవారి యంత్ర విగ్రహ శిఖర వాహన ధ్వజస్తంభ ప్రతిష్ట శుభ ముహూర్తం అనంతరం మహా పూర్ణహృతి ఆచార్య పూజగో దృష్టి దర్శనం విశేష అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# ఎస్ కోట ఎమ్మెల్యేగా పోటీచేస్తా..

**టీడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ**





**ఎస్ కోట/ కొత్తవలస మార్చి 31ఆంధ్రపత్రిక:** ఎస్ కోట ఎమ్మెల్యే గా పోటీలో ఉంటానని 30వేలమంది బహిరంగ సభలో ప్రకటన చేసిన టీడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ తెలిపారు, అయన అద్వా రయంలో ఆదివారం మద్యానం 3గంటల కు శృంగవరపుకోట అకుల డిపో దగ్గర సుమారు 30 వేల లమందితో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తను శృంగవరుకోట నియోజక వర్గంలో ఉన్న ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గత రెండేళ్లుగా వచ్చానని చెప్పారు,తను ఈ రెండేళ్లుగా ఏఒక్కరి దగ్గర ఒక్క రూపాయి ఆశించ కుండా తను సంపాదించిన డబ్బుతో కర్చు చేసాననీ తెలిపారు, ఇంతమందిప్రజా అభిమానాన్ని పొందిన తను ఎమ్మెల్యేగా పోటీలో నిలవాలని నిర్ణయించుకోవడం, మీ కోసం పోటీ చేస్తున్న నని తెలిపారు, ఈ కార్య క్రమం లో వివిధ మండలాల టీడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు, కార్య సర్పంచ్లు, టీడిపి కార్య కర్తలు, అభి మానులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో పయనించాలి



**మామిడికుదురు,మార్చ్ 31,ఆంధ్రపత్రిక:** సమాజంలోని యువత సన్మార్గంలో పయనిస్తూ దేశభక్తిని దైవభక్తిని పెంపొందించుకోవాలని మత ప్రబోధకులు మొహమ్మద్ ఇబ్రహీం పిలుపునిచ్చారు. ఇమామ్ హజరత్ అలీ షహదత్ను పురస్కరించుకొని జగ్ మొగలికుదురులోని జహెరా మసీదు నందు జరిగిన మజిలీస్ ఈ మేరకు ఆయన పరువు సూచనలు చేశారు. కూఫా పట్టణంలో ఆనాటి చరిత్రలో ముఖ్య ఘట్టాలను భక్తులకు వివరించారు. హజరత్ అలీ వ్యక్తి కాదని ఒక శక్తి అని అన్నారు. హజరత్ అలీ పై జరిగిన దానిని స్మరించుకుంటూ పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.

# మాడుగుల అసెంబ్లీ టికెట్ గెలిచే అభ్యర్థికి ఇవ్వాలి



**కె.కోటపాడు,మార్చి31(ఆంధ్రపత్రిక):** చంద్రబాబునాయుడు పునరాలోచనచేసి మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్ గెలిచే అవకాశంఉన్న అభ్యర్థికే ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ విశాఖపట్నం రూరల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గవిరెడ్డి రామానాయుడు (గోల్డ్ ) విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన కె.కోటపాడులో టీడీపీ నాయకుడు దోకల నరసింహమూర్తి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పదిహేనేళ్లుగా మాడుగుల నియోజకవర్గంలో పార్టీకి ఎనలేని సేవలు అందిస్తున్నానన్నారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, పలు సేవాకార్యక్రమాలు చేపడుతూ పార్టీని నిలబెట్టుకొచ్చానని చెప్పారు.పార్టీలో ఉంటూ వెన్నుపోటు పొడిచిన వాళ్ళకి టికెట్ ఇవ్వడం ఎంతవరకు సబబు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాకు టికెట్ ఇస్తే 30 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని రామానాయుడు అన్నారు. అంతకుముదు జరిగిన బైక్ ర్యాలీ ముగింపు సమావేశంలో నాలుగు మండలాల్లో రామానాయుడు వెంట నడిచిన నాయకుల్లో పలువురు మాట్లాడుతూ గవిరెడ్డి రామానాయుడును ఇండిపెండెంట్గా నైనా గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా పని చేద్దామన్నారు. గవిరెడ్డిని గెలిపించి చంద్రబాబుకు కానుకగా అందిద్దామని అన్నారు. ఈ సమావేశాలలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కన్నూరు నాగ భూషణం, నాయకులు దోకల నరసింహమూర్తి, బోజంకి సూర్యనారాయణ, వెలగల జగదీష్ తదితరులు ఉన్నారు.

## అచ్యుతాపురం మండలంలో

# టిడిపికి భారీ షాక్..



**అచ్యుతాపురం, మార్చి 31, ఆంధ్ర పత్రిక:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే కన్నబాబు రాజు ఆధ్వర్యం లో సుమారు 50 కుటుంబాలకు పైగా తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు కార్యకర్తలు తీర్థం పుచ్చుకు న్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో అధికార ప్రతిపక్ష పార్టీలు వలస నేతలను ప్రోత్సహిస్తున్నారు. అధికార వైసీపీ పార్టీ విజయం లక్ష్యంగా ఎమ్మెల్యే కన్నబాబు సుకుమార్ వర్మ వ్యూహం పన్నుతున్నారు. గ్రామ గ్రామాన జల్లెడ పడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందు కు క్షేత్రస్థాయిలో అయా పార్టీల నేతలతో మంతనాలు జరుపుతున్నారు. ఎవరికి వారే తగ్గేదే అంటున్న పరిస్థితి కనిపిస్తుంది. ఎలమంచిలి నియోజకవర్గంలో మునిపెన్నడు లేని విధంగా పోటాపోటీగా చేరికలు జరుగుతున్నాయి. ఎన్నికల సమయానికి సమయ వ్యక్తం చేసేందుకు సమయం ఉండడంతో రాజకీయ వేడి రోజురోజుకు పెరుగుతుంది. అనకాపల్లి జిల్లాలో అత్యంత కీలకమైన ఎలమంచిలి నియోజకవర్గ పైనే అందరికీ చూపు. పార్టీలు మారుతున్న నేతలు కండువాలు కప్పుకొని పార్టీకి పని చేస్తారా లేదా అన్న విషయమై చర్చకు దారితీస్తుంది. ముఖ్యంగా ఆపరేషన్ ఆకర్స్ పేరిట అధికార వైసీపీ పార్టీ చక చక పావులు కదుపుతుంది. వ్యూహాత్మకంగా జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ ఎప్పటికప్పుడు అంచనాలు వేస్తున్నారు. ఎవరు ఏ పార్టీలో ఎప్పుడు ఉంటారో ఎప్పుడు మారతారో తెలియని పరిస్థితి కనిపిస్తుంది. పార్టీల కిట్టని వారు ఇప్పుడే కొండలు మార్చడం మొదలు కావడంతో ఎంతవరకు పరిణామాలు కొనసాగుతాయో చూడాల్సిందే. ఎలమంచిలి నియోజకవర్గ అచ్యుతాపురం మండలం ఎస్ ఈ జెడ్ పిట్లపాలెం నుండి అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన 4 వార్డు నెంబర్ పోలారపు చిట్టిబాబు, యాత శెట్టిబలిజ అచ్యుతాపురం మండలం కన్వీనర్ పిల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీని వీడి పొలారపు సత్యనారాయణ, పోలారపు అప్పలరాజు, పోలారపు సత్తిబాబు, పిల్లి కొండలరావు, పిల్లి పుష్పరాజు, కోసెట్టి తాతబాబు, పోసెట్టి సన్యాసిరావు, మనసా అప్పలరాజు, మరిస నాగరాజు తదితరులు వైయస్సార్ పార్టీలో తీరిపోగా వద్దపాలెం గ్రామ యువత ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీని వీడి రాజన్న నాగరాజు మాజీ సర్పంచ్ (చిప్పాడా) అనిమిరెడ్డి రమేష్ నాయుడు, రెడ్డి రమేష్, రాజన్న అప్పలనాయుడు కారు సంజీవరావు రాజాన రవి, రాజాన అజయ్, యడ్ల హరీష్, అనిమిరెడ్డి దిలీప్ తదితరులు 40 కుటుంబా లకు చెందినవారు ఎమ్మెల్యే కన్నబాబు సుకుమార్ వర్మ చేతుల మీదుగా కండువాలు కప్పుకుని వైసీపీలో చేరిపోయారు. రోజురోజుకు గూటికి వస్తున్న ఆదరిస్తూ పార్టీని బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. గ్రామస్థాయిలో ముఖ్య నేతనులతో మంత్రాలు జరుపుతూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించుకొని ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. అచ్చుతాపురం మండల పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీకి చెందిన వారు అత్యధిక సంఖ్యలో చేరడంతో పాటు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దుప్పుతురు గ్రామ సర్పంచ్ దేశంశెట్టి శంకర్రావు, జడ్పిటిసి లాలం రాంబాబు జెడ్పిటిసి కోఆప్షన్ సభ్యులు నర్మల కుమార్ గ్రామ సర్పంచులు విమల నాయుడు, పిన్నమరాజు వాసు, ఎంపీటీసీ లాలం శ్రీను వాసరావు పలువురు వైసిపి ముఖ్య నేతలు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో కార్యక్రమములో పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ రాధాకృష్ణ సేవకు సన్మానం



**కె.కోటపాడు,మార్చి31,ఆంధ్రపత్రిక:** సుమారు పది ఏళ్లుగా పక్షులకు, శునకాలకు దాహార్తిని తీర్చుతున్న పాత్రికేయుడు కుబిరెడ్డి రాధాకృష్ణ, ఆయన కుటుంబ సభ్యులు స్ఫూర్తి దాతలు అని .హెచ్.అర్.పి.సి. నేషనల్ వైస్ చైర్మన్, డాక్టరు అంబేడ్కర్ నేషనల్ ఫెడరేషన్ ఎ.పి.వర్కింగ్ ప్రెసిడెంట్, సామాజిక వేత్త డాక్టరు జొన్నకూటి విజకుమార్ అన్నారు.తన ఇంటి వద్ద మూగ జీవాలకు చలివేంద్రంను ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్ట్ రాధాకృష్ణను ఆదివారం స్టీల్ ప్లాంట్ ఉద్యోగులయిన డాక్టరు విజయ్ కుమార్ ఆయన సహచర ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టరు విజయ్ కుమార్ మాట్లాడుతూ పశుపక్షాదులపై వార్తాకథనాలతో పాటు వాటికి సేవ చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కుబిరెడ్డి రాధా కృష్ణ అభినందనీయులు, ఆదర్శనీయులని అన్నారు.డాక్టరు జొన్నకూటితోపాటు సహచర ఉద్యోగులు(స్టీల్ ప్లాంట్) తోట గోవిందరావు(పర్యావరణ వేత్త), కొప్పుల రమేష్(సంక్షేమ వేత్త) ఉన్నారు.

### విశాఖ దక్షిణ నియోజకవర్గంలో

# ఎమ్మెల్యే వాసుపల్లి సుడిగాలి పర్యటన

**ఇల్లు కాలిపోయిన బాధితురాలికి ఓదార్పు..**
**వందమంది పైగా వైసీపీలో చేరిక...**
**కార్యకర్త కుటుంబాన్ని పరామర్శ...**
**ఎర్నిమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు..**





**విశాఖపట్నం, మార్చి 31 (ఆంధ్రపత్రిక):** విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆదివారం ఆ నియోజక వర్గంలో సుడిగాలి పర్యటన చేశారు.జీవీఎంసీ 34 వార్డు కొబ్బరి తోటలో అగ్నికి ఆహుతైన కార్యకర్త కే. తేజరత్నం ఇంటికి వెళ్లి ఆది వారం వాసుపల్లి గణేష్ కుమార్ ఆ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతితో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా కాలిపోయి సామాగ్రి మొత్తం బూడిదైందన్నారు. కార్పొరేటర్ తోట పద్మావతి మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యే వాసుపల్లి అండగా 34 వార్డుకి అనేక సేవా కార్యక్రమాలతో పాటు, ప్రజలకు అవసరమైన రోడ్లు సామాజిక భవనాలు ప్రభుత్వాసుపత్రిలు, కళ్యాణ మండపం కోట్లాది రూపాయ లతో నిర్మించామన్నారు. తప్పకుండా ఈ వార్డు నుండి అఖండ మెజార్టీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కి అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లింగాల శ్రీను, లండా రమణ, గౌరీశ్, దూడ అప్పారావు, వాసుపల్లి అప్పారావు, అనిల్, గోవింద్ చంటి పాల్గొన్నారు.

**వైసీపీలోకి 100మంది జనసైనికులు** : జీవీఎంసీ 30 వార్డ్ జాలరి పేట నుండి జనసేన కార్యకర్తలు సుమారు 100 మంది పైగా ఎమ్మెల్యే వాసుపల్లి సమక్షంలో వైసీపీలో చేరారు. ఆదివారం ఆసీల మెట్ట కార్యాలయంలో వైసీపీ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు సురకల వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. 30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పల రత్నం (కొండమ్మ), పెంటపల్లి సత్యనా రాయణ, దశమంతల మాణిక్యాలరావు అధ్యక్షతన జాలరి పేటకు చెందిన సుమారు వందమంది జనసేన కార్యకర్తలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కండువా కప్పి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దశవంతుల చిన్ని, రాము, బాలు, జగన్ గోవింద్, రమేష్ పాల్గొన్నారు.

**కార్యకర్త కుటుంబాన్ని పరామర్శ:** జీవీఎంసీ 37వ వార్డు జబ్బర్ తోటకు చెందిన వైసిపి కార్యకర్త రాంప్రసాద్ కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పరామర్శించారు. వార్డు అధ్యక్షుడు నొల్లు పోతురాజు ద్వారా విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి ధైర్యం కల్పించారు.రాంప్రసాద్ తల్లి ఆర్ జి సరోజినీ హార్ట్ బ్రీతింగ్ సమస్యతో బాధపడుతున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**జ్ఞానపురం ఎర్నిమాంబ అమ్మవారిని దర్శించుకున్న వాసుపల్లి..**
దక్షిణ నియోజకవర్గంలో జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారిని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాసుపల్లి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదములు అందజేశారు. అనంతరం అక్కడి వైసీపీ నాయ కుడు కృష్ణ మనవరాలు బారసాలకు వెళ్లి ఆశీర్వచనాలు అందజే శారు. 34వ వార్డులో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కు రోడ్డు మీద చిన్న టీ కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్న మహిళా మా ఎమ్మెల్యే అంటూ అభిమానంతో పిలిచి “టి” చేసి ఇచ్చారు. 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఇతర నాయకులతో అభిమాని చేసి ఇచ్చిన టీనీ తాగారు. కాసేపు బడ్డీలో కూర్చొని అభిమానితో టీ కొట్టు వ్యాపారం రోజువారీ ఆదాయ జీవనం గురించి అడిగి తెలు సుకున్నారు. ఇలా ఆ నియోజకవర్గంలో ఆదివారం సుడిగాలి పర్యటన చేసి, అనేక కార్యక్రమాల్లో వాసుపల్లి పాల్గొన్నారు.

### దక్షిణంలో ప్రచారంలో దూసుకుపోతున్న

# వంశీ కృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం మార్చి 31 (ఆంధ్రపత్రిక):** స్థానిక జీవీఎంసీ 34వ వార్డు, కొబ్బరి తోట ,అల్లిపురం ఏరియాలో టిడిపి సిటీ అధ్యక్షుడు గండి బాబ్జి, తెలుగుదేశం జనసేన, భాజపా (ఉమ్మడి) అభ్యర్థి వంశీ కృష్ణ ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఆ ఏరియాల్లో ప్రజల అవసరాలు తెలుసుకున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ రావాలంటే ఉమ్మడి ప్రభుత్వం రావాలన్నారు. ఆ ఏరియా ప్రజలు వంశీ కృష్ణకి బ్రహ్మరధంపట్టారు, అడుగుడుగునా హారతులు పట్టారు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంతో ప్రచారం చేసారు, త్వరలో రావణరాజ్యం పోయి రామరాజ్యం వస్తుందన్నారు. సౌత్‌లో వాసుపల్లికి 10 ఏళ్లు అధికారం ఇస్తే చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేసారు, ఈ ప్రచారంలో 34వ వార్డు జనసేన వార్డు అధ్య క్షులు నరేష్, మచ్చరాజు, పిల్లి రమణ,టీడీపీ వార్డు అధ్యక్షులు రాంకుమార్, బీజేపీ వార్డు అధ్యక్షులు చిన్నా, పార్టీ ముఖ్య నాయకులు, అత్తిలి శంకరరావు, రాంకుమార్, జనసేన పార్టీ ముఖ్య నాయకులు శివప్రసాద్ రెడ్డి, గోపికృష్ణ, టీడీపీ నాయకులు పొడుగు కుమార్, బుచ్చా రామి రెడ్డి , వానపల్లి ఫణి కుమారి, తెలుగుదేశం, జనసేన, బిజెపి, వార్డు అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, అభిమనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గైస్ కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత



**విశాఖపట్నం, మార్చి 31 (ఆంధ్రపత్రిక):** స్థానిక గైస్ కళాశాలలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు ప్రధాన కార్యక్రమం ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె శివశంకర్ రెడ్డి హాజరై, ఆయన చేతుల మీదుగా ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఇండస్ట్రియల్ సేఫ్టీ కోర్సు పూర్తి చేసిన 48 మంది, ఫైర్ సేఫ్టీ కోర్సు పూర్తి చేసిన 15 మంది, కెమికల్ ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన నలుగురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ, గైస్ కళాశాలలో చేరి విద్య అభ్యసించిన వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయనితెలిపారు. ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ మాట్లాడుతూ, తక్కువ ఫీజులతో రెండేళ్లు, ఏడాది కోర్సులు పూర్తి చేసుకున్న వారికి తక్షణమే ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, ఫీజులు కూడా తక్కువగా ఉంటాయని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బివి లక్ష్మణరావు తో పాటు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

### వైసిపి గెలుపే లక్ష్యంగా

# కార్యకర్తలు పని చేయాలి



**విశాఖపట్నం, మార్చి 31 (ఆంధ్రపత్రిక):** విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి సైనికుల్లా పనిచేయాలని, ఆ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 42వ వార్డు పరిధి రైల్వే న్యూ కాలనీ బజార్ లైన్ శివాలయం సమీపంలో ఆ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లిలావతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల కార్యాలయాన్ని ఆదివారం కె కె రాజు ప్రారంభించారు. అనంతరం ఆ వార్డు నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ స్థానిక ప్రజలను సమన్వ పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకట్రావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, జిల్లా యువజన విభాగం ప్రెసిడెంట్ ఆళ్ళశివ గణేష్, ఆ వార్డు సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**క్రిష్టియన్ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు..**
ఈస్టర్ దినోత్సవం సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఆదివారం పలు చర్చ్ లనుసందర్శించారు. ఈమేరకు 46వ వార్డు శాంతినగర్ చర్చ్, 48వ వార్డు శ్రీనివాసనగర్ చర్చ్ ను కె కె రాజు సందర్శించి, ఆయా చర్చి లలో నిర్వహించిన ప్రార్థనల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రిష్టియన్ సోదరులకు కె కె రాజు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కులా, మత, రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి నిస్వార్థంగా పనిచేస్తున్నారని అన్నారు. సంక్షేమ సమాజ స్థాపన కై ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విజయం వైపు నడిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం ప్రెసిడెంట్ ఆళ్ళశివ గణేష్, జేసీఎస్ మండల కన్వీనర్లు నీలి రవి, వసంతల అప్పారావు, బి గోవింద్,కె చిన్న, కర్రి రామారెడ్డి, చర్చి ఫాస్టర్స్, 46వార్డు 48 వార్డు సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బానాదిలో క్రైస్తవుల రన్ ఫర్ జీసస్



**వేపాడ,మార్చి31(ఆంధ్రపత్రిక):** మండలంలోని బానాది గ్రామంలో బ్యూల బ్లెస్సింగ్ చర్చ్ పాస్టర్ రెవ.బి. జాన్ హైడ్ సారథ్యంలో క్రైస్తవుల రన్ ఫర్ జీసస్ కార్యక్రమం అద్భుతం గా జరిగింది. ఈ సందర్భంగా ఫాస్టర్ రెవ. బి. జాన్ హైడ్ క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవాళి పాపముల కోసం ఏసు క్రీస్తుకు గుడ్ ఫ్రైడే రోజున శిలువ వేయబడి చనిపోగా తిరిగి ఆది వారం నాడు లేచిన సంధర్భంగా క్రైస్తవులందరూ సువార్తను ప్రకటించడం జరిగిందన్నారు.ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో మండలం లోని బానాది, బల్లంకి,ఎం. సింగవరం,రెడ్డిపాలెం తదితర గ్రామాలకు చెందిన క్రైస్తవ సోదర సోదరీ మణులు పాల్గొని నిర్వహించగా ఈ కార్యక్రమం అందరినీ విశేషంగా ఆలోచింపజేసింది.

## జై రామానాయుడు...జై జై రామానాయుడు...



**కె.కోటపాడు,మార్చి31(ఆంధ్రపత్రిక):** మాడుగుల నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ పై పునరాలోచన చేసి గెలిచే అభ్యర్థికి టికెట్ ఇవ్వాలి అని మాడుగుల నియోజకవర్గం నాయకులు, కార్యకర్త లు వందలాది బైక్‌లతో ఆదివారం నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. మాడుగుల మండలం శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయం సమీపం నుంచి బైకుల ర్యాలీ ప్రారంభమయ్యింది. చీడికాడ మండలం మీదుగా దేవరాపల్లి మండలం, దేవరాపల్లి టౌన్ నుంచి మండలంలోని ఆనందపురం కూడలి మీదుగా మండలం కేంద్రం కె కోటపాడుకు చేరుకుంది. ఈ ర్యాలీలో నాలుగు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అభిమానులు, వర్గీయులు పాల్గొన్నారు. జై రామానాయుడు..జై జై రామానాయుడు అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ నినాదంతో ముద్రించిన రామానాయుడు ఫోటోలను వారు ర్యాలీలో ప్రదర్శన నిర్వహించారు.

### చంద్రబాబు మళ్ళీ సిఎం అయితే

# ఉపాధి అవకాశాలు



**కె.కోటపాడు,మార్చి31(ఆంధ్రపత్రిక):** టిడిపి,జనసేన, బీజేపీ పార్టీల మాడుగుల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావు ఆధ్వర్యంలో మండలం గొండుపాలెంలో ప్రజాగళం నిర్వహించా రు. టిడిపి శ్రేణులతో ప్రసాదరావు ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్-6 పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా సాదరంగా ఆహ్వానించిన గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతో మాత్రమే మాడుగుల నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అన్నారు. మాడుగుల అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థిం చారు. రాష్ట్రానికి చంద్రబాబు సి.ఎం. అయితే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు.ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ప్రగతి బాట పట్టించి.మాడుగులను ముందుకు నడిపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసాదరావుతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్,గ్రామ సర్పంచ్ బండారు కనక మల్లేశ్వరి ప్రతినిధి బండారు లక్ష్మణ రావు , బండారు ముత్యా పాత్రుడు, పూడి నారాయణమూర్తి, క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ, మండల బీజేపీ అధ్యక్షుడు కొట్టాన ఈశ్వరరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బాలబోయిన సంతోష్, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు సబ్బవరపు రామునాయుడు,ఎ.కోడూరు సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, నాయ కులు లెక్కల అవతారం, బండారు నరసింహనాయుడు, పలుగ్రామాల టీడీపీ-జనసేనపార్టీ-బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మలసాల భరత్ కుమార్ దంపతులకు

## పూలవర్షంతో బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



**అనకాపల్లి, మార్చి 31,ఆంధ్ర పత్రిక:** జీవీఎంసీ 80వార్డులో కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ చిన్నబ్బాయి గూడెం కర్రి వారి వీధి లో జరిగిన ఎన్నికల ప్రచారంలో అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ వారి సతీమణి నివేదిత పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్తూ మే 13 తారీకున జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. రాజన్న రాజ్యం కావాలంటే జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని ఓటర్లను అభ్యర్థించారు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ సంక్షేమ పథకాలు ఇవ్వడంలో జగన్మోహన్ రెడ్డికే సాధ్యమన్నారు తెలుగుదేశం బిజెపి జనసేన ఎన్ని పార్టీలు కలిసిన వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆయన అన్నారు ఎంపీ అభివృద్ధిగా బూడిముత్యాల నాయుడు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అనుకోరారు. ఎన్నికల ప్రచారంలో అడుగున మహిళలు నీరాజనాల పలికారు రాష్ట్రము సంక్షేమ అభివృద్ధి జరగాలన్న జగన్మోహన్ రెడ్డి వల్ల సాధ్యమన్నారు. ఇంటింటి ప్రచారంలో వెళ్తున్నప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు, మహిళలు, అభిమానులు నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అన్న సమారాధనతో ముగిసిన

## శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర



**నరసాపురం/మొగల్తూరు మార్చి 31 (ఆంధ్ర పత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు కోట మార్గం లో వేంచేసియున్న శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. ముగింపు సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. మొగల్తూరు గ్రామం చుట్టుపక్కల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అనంతరం ప్రసాదమును స్వీకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

### నవోదయకు ఎంపికైన

## “అయ్యన్న స్కూల్” విద్యార్థిని



**కె.కోటపాడు,మార్చి31(ఆంధ్రపత్రిక):** స్థానిక అయ్యన్న ఇంగ్లీష్ మీడి యం స్కూల్‌లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని పూతిక సాయిశ రణ్య విశాఖపట్నం కొమ్మాదిలో గల జవహర్ నవోదయ స్కూల్‌లో ఆరవ తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యిందని అయ్యన్న విద్యా సంస్థల కరెస్పాండెంట్ డాక్టరు ఖాశీం తెలిపారు.ఈ ఏడాది జనవరిలో జరిగిన నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఆదివారం విడు దల చేసిన ఫలితాల్లో కె.కోటపాడు మండలంలో అయ్యన్న స్కూల్ నుం డి సాయిశరణ్య ఉత్తీర్ణు రాలయ్యి అడ్మిషన్‌కు అర్హత పొందిందని ఆయన చెప్పారు.సాయి శరణ్య నవోదయకు ఎంపిక కావడం పట్ల స్కూల్ కరెస్పాండెంట్ డాక్టరు ఖాశీం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

### నవోదయ పాఠశాలకు

## ఎంపికైన రామన్నపాలెం విద్యార్థి



**అచ్చుతాపురం, మార్చి31(ఆంధ్రపత్రిక):** అచ్చుతపురం మండ లంలోని అచ్యుత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఐదో తరగతి చదువుతున్న రామన్నపాలెం గ్రామానికి చెందినదాసరి వీర బాబు ఇటీవల జరిగిన కేంద్ర ప్రభుత్వ నవోదయ స్కూల్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. విద్యార్థి విజయం పట్ల తల్లి దండ్రులతోపాటు కరస్పాండెంట్ శేషగిరిరావు హెడ్ మాస్టర్ పల్లే శ్రీనివాసరావు తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షల ఉత్తీర్ణత సాధించిన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా..



**వేపాడ,మార్చి31(ఆంధ్రపత్రిక):** రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నైన నన్ను,ఎంపీ అభ్యర్థైన శ్రీ భరత్‌ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి ఆదరిం చండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జ్ కోళ్ళ లలిత కుమారి అన్నారు.మండలంలోని ముకుంద పురం,ఓబులయ్య పాలెం,పాటూరు గ్రామాలలో ఆదివారం ఉదయం శంఖారావం, సూపర్ సిక్స్ కార్యక్రమాలను నిర్వహించారు. ముందు గా ముకుందపురం గ్రామంలో గడపగడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధిని,సార్వత్రిక ఎన్నికల తెలుగుదేశం మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.అలాగే గ్రామం లోని గ్రామ మాజీ సర్పంచ్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడు తూ ముకుందపురం గ్రామానికి అమెరికా ఎమ్మెల్యే ఏమి చేశారని ప్రజలను అడిగారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో 1.50 కోట్లకి పైగా నిధులు ఇచ్చానని ఒక్కసారి ప్రజలకు గుర్తు చేశారు. ఒక్క ఛాన్స్ అని చెప్పి జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసిందని,మళ్లీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు వివరించారు.సైకో ప్రభుత్వాన్ని గద్దె దించి,చంద్రన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు.అనంతరం సాయంత్రం ఓబులయ్య పాలెం, పాటూరు గ్రామాలలో,ప్రతి ఇంటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ,సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు.ఎన్నికల సమయంలో గ్రామాల్లో దొంగలు తిరుగుతారని ఎవరు వారి మాయ మాటలను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,ఓబులయ్య పాలెం మాజీ సర్పంచ్ తెదేపా సీనియర్ నాయకులు దివదారి అప్పల నారాయణ, కాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ళ భూపాల్ నాయుడు,గుంటుపల్లి దేముడు నాయుడు,నిరుజోగి అమ్మ తల్లి నాయుడు,గోకాడ నాగభూ షణం,ఏడువాక రామకృష్ణ,గొర్రెపోటు రాము,కరకవలస సూర్యం, టిఎన్ఎస్ఎఫ్ యువకులు సంజీవ నాయుడు,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

### తూర్పుకనుపూరు ముత్యాలమ్మ

# జాతరకు సర్వం సిద్ధం

**-లక్షలాదిగా తరలిరానున్న భక్తులు.**

**-భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నాం.**

**- ముత్యాలమ్మ దేవస్థానం ఈవో నవీన్ కుమార్ వెల్లడి.**



**గూడూరు,మార్చి 31 (ఆంధ్ర పత్రిక) :** చిల్లకూరు మండలం తీర ప్రాంతంలోని తూర్పు కనుపూరులో ముత్యాలమ్మ జాతరకు భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం తూర్పు కనుపూరు లోని ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయంలో ఆలయ ఈ.వో నవీన్ కుమార్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుండి ప్రారంభం కానున్న జాతరకు లక్షలాదిగా తరాలిరానున్న భక్తులతో సందడిగా మారనుంది అన్నారు. ..తూర్పుక నుపూరులోని ముత్యాలమ్మ ఆలయ అనుబంధంగా వెలసిన పోలేరమ్మ జాతరను ప్రతి ఏటా ఉగాదికి ముందు వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. దీనిని ముత్యాలమ్మ జాతర అని పిలుస్తారన్నారు. ఈ జాతరకు ఎంతో ప్రత్యేకత నెలకొందనీ,. ఈ నేపథ్యంలో జాతర రోజున అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు కర్ణాటక తమిళనాడు తెలంగాణ ఆంధ్రా ప్రాంతాల్లోని వివిధ జిల్లాలకు చెందిన భక్తులు సుమారు 5 లక్షల వరకు తరలివస్తారు అన్నారు. ఏప్రిల్ 2 వ తారీఖున పోలేరమ్మ అమ్మవారి నిలుపుతో జాతర ప్రారంభం అయి 5 వ తారీఖున పోలేరమ్మ ను వెళ్లనంపు ఉత్సవంతో తూర్పుకనుపూరు ముత్యాలమ్మ జాతర ముగుస్తుంది. అన్నారు.. జాతరకు సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# బీసీలకు తెదేపాతోనే మనుగడ



**వి.కోట మార్చి 31(ఆంధ్ర పత్రిక):** ఆదివారం స్థానిక జి ఎం ఎస్ కల్యాణమండపంలో మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి ఆదేశానుసారం వికోట మండల పార్టీ అధ్యక్షుడు ఏఎం రంగనాథ్ ఆధ్వర్యంలో క్లస్టర్ల వారీగా బీసీ కులాల డిక్లరేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ బీసీల కు ఇస్తామన్నటువంటి సంక్షేమ పథకాలు, బీసీలకు చట్టబద్రత, 50 ఏళ్లకే బీసీలకు పింఛన్ తదితర విషయాలను వివరించారు. అన్ని హామీలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్ ఈశ్వర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పి నాగభూషణం, క్లస్టర్ ఇంచార్జ్ బిఆర్ రాంబాబు,జిల్లా అధికార ప్రతినిధి చౌడప్ప ,రామ్మూర్తి ఆచారి, జనసేన అధ్యక్షుడు బాబు, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, అన్ని కులాల సంఘ నాయకులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాల రథసారధి

# సీఎం జగన్‌కు మరోసారి పట్టం కట్టండి



**చౌడేపల్లి,మార్చి31(ఆంధ్రపత్రిక):** సంక్షేమ పథకాల రథసారధి సీఎం జగన్మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని ప్రజలకు వైఎస్ఆర్సిపి నాయకులు విజ్ఞప్తి చేశారు.చౌడేపల్లి మండలంలోని 19 పంచాయతీల్లో వైఎస్ఆర్సిపి శ్రేణులు చేపట్టిన ఇంటింట ప్రచారం రెండవ రోజుకు చేరుకుంది.ఇందులో భాగంగా ఆదివారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కులమత రాజకీయాల కతీతంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తూ పారదర్శకవంతమైన పాలన అందించారని కొనియాడారు.ఈ పథకాలన్నీ యధావిధిగా కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పాలను కొనసాగిస్తూ ప్రజల హృదయాల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి చెరగని ముద్రవేశాలన్నారు.త్వరలో జరగబోవు ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేసి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈప్రచారంలో జడ్పిటిసి ఎంపీటీసీ,ఎంపీపీ,వైస్ ఎంపీపీలు సర్పంచులు మండల వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఆటో టైర్ పగిలి రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మహిళలు మృతి





**పత్తికొండ,మార్చి 31 (ఆంధ్ర పత్రిక) :** పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని మద్దికేర మండల కేంద్రానికి సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడి కక్కడే మృతి చెందారు. మరో ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి. పత్తికొండ నియోజకవర్గం పరిధి లోని మద్దికేర సమీపంలోని పెట్రోల్ బంకు దగ్గర వద్ద గుంతకల్ నుండి వ్యవసాయ కూలీలును మద్దికేర గ్రామానికి తీసుకువస్తున్న టాటా ఏసీ ముందు టైరు పగిలి అదుపుతప్పి సమీపంలోని కరెంటు స్తంభాన్ని ఢీకొట్టడంతో ఢీకొట్టడం జరిగింది. దీంతో టాటా ఏసీలో ప్రయాణిస్తున్న మద్దికర గ్రామానికి చెందిన పందిర్లపల్లి ఆదిలక్ష్మి (55) ఇద్దరు మహిళా వ్యవసాయ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. అదే ఆటోలో ప్రయాణిస్తున్న మద్దికేరకు చెందిన, సరస్వతితో పాటు మరో 20 మంది కి తీవ్ర గాయాలు కాగా అనంతపురం జిల్లా, గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారమని మద్దికేర పోలీసులు తెలిపారు.

### ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న

# పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**పత్తికొండ,మార్చి 31 (ఆంధ్ర పత్రిక):** మండల కేంద్రమైన మద్దికేర గ్రామ శివారులో టాటా ఏసి వాహనానికి టైరు పేలడంతో ప్రమాదం జరిగి ఇద్దరి మహిళలు మృతి చెందిన కాకుండా 21 మంది మహిళలు గాయపడటంతో విషయం తెలుసుకున్న లిపత్తికొండ ఎమ్మెల్యేకంగాటి శ్రీదేవమ్మ హుటాహుటిన కర్నూల్ నుంచి బయలుదేరి లిగుంతకల్లు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి మృతిచెందిన గొల్ల సంజమ్మ, ఆది లక్ష్మీనీ మరియు క్షతగాత్రులను పరామర్శించి అక్కడ నుంచి లైఫ్ లైన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మరికొంత మంది బాధితులను కూడా పరామర్శించారు.ప్రమాదం జరిగిన సంఘటన గురుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటనలో పొట్టకూటి కోసం వెళ్లి మృతి చెందడం చాలా బాధా కరం అని ఎమ్మెల్యే తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మద్దికెర మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఉన్నారు.

### నమ్మించి నట్టేట ముంచే

# నయ వంచకుడు జగన్



**ఎమ్మిగనూరు, మార్చి 31 (ఆంధ్ర పత్రిక):** మన్మినోళ్లను నట్టేట ముంచే నయ వంచకుడు జగన్ పనికిరాని దద్దమ్మ నారా చంద్రబాబు నాయుడు ఘాటుగా విమర్శించారు. ఆదివారం తేరుబజారు నందు ఏర్పాటు చేసిన ప్రజా గళం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బివి జయ నాగేశ్వర రెడ్డి ఎంపి అభ్యర్థిగా పంచలింగాల నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజానీకం మండే ఎండలో లేక లెక్కచేయకుండా అభిమానాన్ని చూపించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు మాట్లాడుతూ వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం అని ఎద్దేవా చేశారు. ఐదేళ్ళలో ఒక్క ఇరుగేషన్ ప్రాజెక్టులు చేపట్టలేని మూర్ఖులు అన్నారు. ఎన్టీ రామారావు కుటుంబానికి ,మా కుటుంబానికీ ఆప్తులు బీవీ కుటుంబం అన్నారు. నియోజక వర్గానికి ఎన్నో సేవలు అందించి అవినాభావ సంబంధం ఉన్న కీ,శే బీవీ మోహన్ రెడ్డి అందుకే వారి సేవలు కొనసాగించటానికి బీవీ జయ నాగేశ్వరరెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇచ్చానన్నారు. అందుకే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆశీర్వదించి, అత్యధిక మెజారిటీతో గెలిపించి, నియోజక వర్గాన్ని అభివృద్ది పథంలో పెట్టే భాధ్యత ప్రజలుగా మీదే అన్నారు. అలాగే నిజమైన సామాజిక న్యాయం టీడీపీ తోనే సాధ్యం అని కురుబ సామజిక వర్గానికి చెందిన పంచాలింగాల నాగరాజుకు కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థిగా ఇచ్చానని అన్నారు. అందుకే వారి ఇద్దరిని ఆశీర్వదించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సామాజిక న్యాయం అంటే ఏమిటో చేసి చూపించే పార్టీ టీడీపీ పార్టీ అని, భూటకాలు, నాటకాలు ఆడుతున్న పార్టీ వైఎస్సార్ సీపీ పార్టీ అని ఎద్దేవ చేశారు. ఎన్నికలు లాంఛనమే అని, రాష్ట్రం లో అధికారంలోకి వచ్చేది టీడీపీ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో సభలు చూశానని, ఎమ్మిగనూరు ప్రజాగళం లో మండే ఎండల్లో ఎనలేని అభిమానం తో ప్రజల ఉత్సాహాన్ని నా జీవితం లో చూడలేదన్నారు.ఈ ఉత్సాహం చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ ముక్కలు, ముక్కలు అయిపోయి డస్ట్ బిన్ లోకి పోవడం ఖాయమన్నారు.హూ కిల్డ్ బాబాయ్ అని పదే,పదే ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. చంపిన అవినాష్ రెడ్డికి ఎంపి సీటు అని, చచ్చిపోయిన బాధితులకు జైలు పరీక్ష తో సొంత చెల్లెలు పైనే కేసులు పెట్టి, సొంత నాన్న సాక్షి గా అబద్ధాలు చెప్పిన ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాయలసీమ లో ఇంతమంది ఎమ్మెల్యేలను గెలిపించారు,ప్రత్యేక రాయలసీమకు నీళ్ళు ఉంటే రతనాల పండించే రైతులు ఇక్కడున్నారన్నారు. అన్ని ప్రాంతాల్లో కంటే నీళ్ళు లేకుండా వెనుకబడిన ప్రాంతం కర్నూలు పార్లమెంట్ అన్నారు. కర్నూలు జిల్లా లో ఎక్కువగా పేద, బడుగు బలహీన, చేనేత వర్గాల వారున్నారని , వారికి టీడీపీ కి ఉన్న అనుబంధం అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి, అదే మాదిరిగా సోమ్ నాథ్ ఇద్దరూ ఎమ్మిగనూరు అభివృద్ధి కి సేవలందించాలని అన్నారు. చేనేతల కు హ్యాండ్ లూం ఉంటే రెండువందల యూనిట్స్ వరకు,పవర్ లూమ్ ఉంటే ఐదువందల వరకు ఉచిత కరెంట్ ఇస్తామని, బుడగ జంగాల ను కూడా ఎస్సీ లోకి చేరుస్తామని, చేనేతలకు ప్రత్యేక కార్పొరేషన్ ల ద్వారా ఆర్థిక సహాయం చేస్తామన్నారు. టెక్స్ టైల్స్ పార్క్ పెడితే దుర్మార్గులు అన్యాయం చేశారని, మళ్ళీ టీడీపీ అధికారంలోకి రాగానే టెక్స్ టైల్స్ పార్క్ తెస్తామని, ఎమ్మిగనూరు కేంద్రంగా చేనేత పరిశ్రమ పెడతామని అన్నారు. వాల్మీకులను ఎస్టీలో చేర్చుటకు కృషి చేస్తామని, ఎస్సీ లో వర్గీకరణ చేపడతామని తెలిపారు. అన్ని వర్గాల వారిని జగన్ నాశనం చేశాడని విమర్శించారు.ఈ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పొత్తులు ఉండాలని చెప్పిన మొదటి వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, అందుకే బిజెపి, జనసేన, టీడీపీ ఉమ్మడిగా రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని పొత్తు పెట్టుకున్నామన్నారు. ఉమ్మడి కూటమి అధికారంలోకి రాగానే అంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానన్నారు. ఆడబిడ్డలకు నెలకు పదిహేను వందల రూపాయలు ఎంతమంది ఉంటే అంత మందికి ఇస్తానన్నారు. ప్రతి రైతుకు ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని, డ్రిప్ ఇరిగేషన్, సాగునీటి ప్రాజెక్టులు తెస్తామని, తల్లికి వందనం, మహిళల కు ఉచిత ఆర్టీసి ప్రయాణం, బిసి లకు యాభై ఏళ్లకె పెన్షన్ ఇస్తామని, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, అలాగే అధికారంలోకి రాగానే నా మొట్ట మొదటి సంతకం మెగా డిఎస్సి పైనే ఉంటుందని తెలిపారు.

# 85 శాతం హామీలు నెరవేర్చలేదు...

**- నాసిరకం మద్యంతో 35 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారు..**

**- మద్యపాన నిషేధం తుంగలో తొక్కాడు..**

**- నాసిరిక మద్యపానం వల్ల 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు..**

**- రాక్షస పాలనకు రామ్ రామ్ పలుకుదాం..**

**- ప్రజాభివృద్ధికి పాటుపడే టిడిపిని స్వాగతిస్తాం..**

**- తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి బికె పార్థసారధి**



**హిందూపురం, మార్చి 31 (ఆంధ్ర పత్రిక):** రాష్ట్రంలో గత 5 సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన సాగించిందని దీన్ని దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి రాంరాం పలికి ప్రజాభివృద్ధికి పాటుపడే టిడిపిని స్వాగతించాలని హిందూపురం పార్లమెంట్ ఉమ్మడి టిడిపి అభ్యర్థి బికె పార్థసారథి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి బికె పార్థసారథి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు వివరాలు వెల్లడించారు. వైసిపి పాలనంతా రాజకీయ కక్షతో పరిపాలన సాగించారు తప్ప ప్రజాభివృద్ధికి ఏమాత్రం పాటుపడలేదన్నారు. 2019లో ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేర్చలేదని ఏదో నవరత్నాలు పేరుతో బటన్ నొక్కి అరకొరగా డబ్బులు వేసేరు తప్ప సంతృప్తికరంగా ఏమాత్రం లేవన్నారు. మద్య నిషేధం అన్నారు, రాజధాని నిర్మిస్తామన్నారు, పోలవరం నిర్మిస్తామన్నారు, ప్రత్యేక హోదా తెస్తామన్నారు వీటిని ఏమాత్రం నెరవేర్చలేదన్నారు. వీటన్నిటిని తీసుకురాకుండా విఫలమయ్యారని ఆరోపించారు.ఎస్సీ, ఎస్టి, బీసీ సబ్ ప్లాన్ నిధులు ఎక్కడికెళ్లాయి వారి అభివృద్ధి ఎక్కడికెళ్ళిందని ప్రశ్నించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనంతా ఇసుక మాఫియా, మద్యం మాఫియా, భూమాయ, గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా జరిగాయి తప్ప అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. ఇక రాజకీయ కక్షతో టిడిపి నాయకులపై దాడులు, దౌర్జన్యాలు, కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఇలాంటి దుష్ట పరిపాలనకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఓ ప్రక్క ప్రజాభివృద్ధి, మరో ప్రక్క ప్రజా సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారన్నారు. నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఎంతో సుభిక్షంగా సాగిందని రైతులు, కర్షకులు, కూలీలు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఎంతో సంతృప్తిగా ఉండే వారన్నారు. అదే వైసిపి పాలనలో వీరందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏదేమైనాప్పటికీ రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి విజయ దంకా మ్రోగిస్తుందని తద్వారా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అన్ని వర్గాల వారికి అభివృద్ధి చేస్తారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయి సైకిల్ గుర్తుకు ఎప్పుడు ఓట్లు వేస్తాం ఎప్పుడు ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారని వారి కలలకు సాకారం మరో 40 రోజుల్లో నెరవేరుతుందన్నారు. హిందూపురం పార్లమెంట్, అనంతపురం పార్లమెంట్‌తో పాటు అన్ని నియోజక వర్గాల్లో టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, బేవనహల్లి ఆనంద్, అమర్, అనిల్, బాచి, చంద్రమోహన్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ అక్రమ మద్యం జోరు

**సరిహద్దులు దాటుతున్న అక్రమ కర్ణాటక మద్యం**

**మామూళ్ల మత్తులో అధికారులు**

**యదేచ్ఛగా సాగుతున్న కర్ణాటక అక్రమ రవాణా మద్యం**

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి**

**రచ్చుమర్రి ముఖ్య కేంద్రంగా అక్రమ మద్యం రవాణా**






**మంత్రాలయం, మార్చి 31 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో మంత్రాలయం మండలం మాధవరం చెక్ పోస్టు నుండి కర్ణాటక అక్రమ రవాణా మద్యం ఏదేచ్ఛగా అక్రమ మద్యం రవాణా కొనసాగుతోంది.అధికారులు మామూళ్ల మత్తులో ఊగుతున్నారు. మాధవరంకు మూడు కిలోమీటర్ల ఉన్న గిల్లేసుగూరు నుండి రోజు అక్రమంగా కర్ణాటక మద్యం సరిహద్దులు దాటుతున్న అడిగే నాథుడే లేదనేది బహిరంగమే.పట్టపగలే ద్విచక్ర వాహనాలలో మాధవరం చెక్ పోస్టు దాటుతున్న పట్టుకునే వారు లేరు.రాత్రి పదిగంటల తరువాత అక్రమ వ్యాపారులు కర్ణాటక నుండి మద్యం తరలిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో మద్యం రేట్లు అధికంగా ఉండటంతో మద్యం ప్రియులు కర్ణాటక మద్యం పై మక్కువ చూపుతున్నారు. అక్కడ 90 ఎం.ఎల్. టెట్రా పాకెట్ 35 రూపాయలు ఉండగా, గ్రామాల్లో 70 రూపాయలుకు అమ్మి సొమ్ము చేసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.పర్యవేక్షణ లోపమో లేక మామూళ్ల వత్తిళ్లకు అలవాటు పడో అక్రమ రవాణా మద్యం సరిహద్దులు దాటుతున్నాయి సార్వత్రిక ఎన్నికలు వస్తుండటంతో ప్రజా ప్రతినిధులు ,నాయకులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి నోటుతో పాటు మద్యాన్ని సరఫరా చేస్తారు. మంత్రాలయం మండలం లోని ప్రతి గ్రామంలో బెల్టు షాపులు ఉన్నాయి.అధికారులు బెల్టు షాపు నిర్వాహకులతో మామూళ్ల అందుకుంటున్నారు.మాధవరం చెక్ పోస్టు నుండి అక్రమ మద్యం తెచ్చి, రచ్చుమర్రి, సుకేశ్వరి, మాలపల్లి, వగరూరు, సుగూరు, చిలకలడోన, కల్లుదేవకుంట, బుదురు మంత్రాలయం తదితర గ్రామాలలో పాటు కోసిగి మండలంలోని గ్రామాలు, పెద్దకడబూరు గ్రామాలకు రచ్చుమర్రి ముఖ్య కేంద్రంగా సరఫరా అవుతున్నాయి. అక్రమ మద్యం వ్యాపారులు తమ సొంత వాహనాల్లో మద్యం తరలించి సొమ్ము చేసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.అడపా దడపా పోలీసులు కేసులు నమోదు చేసి తమ చిత్త శుద్దిని నిరూ పించు కుంటున్నారు. అసలైన వారిని వదిలి కేసులు నమోదు చేస్తున్నారు. కొన్నిసార్లు నాయకుల వత్తిళ్ళకు తలొగ్గి పోలీసులు మద్యంతో పాటు ద్విచక్ర వాహనాలను వదిలివేసిన సంఘటనలు ఉన్నాయి. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో గ్రామాల్లో కర్ణాటక మద్యం నిలువ చేసి ఓటర్లకు గాలం వేస్తున్నారు.వ్యాపారులు ఇక్కడ తమ తెలివిని ప్రదర్శి స్తూ,మద్యాన్ని పొలాల్లో,వంకల్లో, చెట్లపొదల్లో దాచి పెడుతున్నారు. కర్ణాటక మద్యం ఒక టెట్రా బాక్స్ 3500 రూపాయలు ఉండగా ఇక్కడ 7000 రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకొని కాసులు సంపాదిస్తున్నారు. బెల్టు షాపు నిర్వాహకులు గ్రామ స్థాయి నాయకు లు కనుసన్నల్లో వ్యాపారాలు చేస్తూ వారికి పర్సెంటేజీలు ఇస్తూ, పోలీసులు పట్టుకున్న వారిమీద కేసు లేకున్న చేస్తున్నారు.ఏది ఏమైనా అక్రమ రవాణా మద్యంను అరికట్టాల్సిన పోలీసులు మద్యం వ్యాపారులతో చేతులు కలపడటంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**మాధవరం ఎస్ ఐ వివరణ:**

మాధవరం చెక్ పోస్టు దగ్గర పూర్తి స్థాయి పటిష్ట భద్రత,నిఘా పెంచాము, ఎటువంటి అక్రమ మద్యం రవాణా జరగడంలేదని మా దృష్టికి వస్తే ఖచ్చితంగా కేసులు నమోదు చేస్తావని తెలిపారు.

# విద్యార్థుల్లో మానసిక విద్యా వికాసాన్ని పెంపొందించాలి



**డోన్, మార్చి 31, ఆంధ్ర పత్రిక:** విద్యార్థుల్లో మానసిక విద్యా వికాసాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యావేత్తలు సునీత భట్టాచార్య, మండవ ప్రసన్న లు పిలుపునిచ్చారు. పట్టణంలోని మర్రి రాఘవయ్య భవన్లో ఆదివారం ప్రస్తుత పరిస్థితుల్లో విద్యా విధానంపై పిల్లలు- తల్లిదండ్రులు తీసుకోవాల్సిన చర్యల గురించి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కేజీ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్య క్రమంలో మూడు దశాబ్దాల పాటు విద్య రంగంలో ఎంతో అను భవం ఉన్న పేరెంటింగ్ నిపుణురాలు సునీత భట్టాచార్య చిన్నపి ల్లలతో తల్లిదండ్రులు ఏ విధంగా నడుచుకోవాలో కులంకుషంగా వివరించారు. 20 శతాబ్దంలో చిన్నారుల పెంపకం తల్లిదండ్రుల పాత్ర, 21వ శతాబ్దంలో తల్లిదండ్రుల పాత్రలో వచ్చిన మార్పుల గురించి చక్కగా వివరించారు. గతంలో తల్లిదండ్రుల నడవడికల ఆధారంగానే పిల్లల విద్య కొనసాగేదని, ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు మానసిక దృఢత్వం కలిగి వున్నట్లు వివరించారు. చక్కని మార్గంలో పిల్లలను నడిపిస్తే మార్గదర్శకులుగా నిలుస్తారని స్పష్టం చేశారు. డోన్ ప్రాంతానికి చెందిన జనార్ధన్ రెడ్డి అనే వ్యక్తి ఒక సామాన్య కుటుంబంలో పుట్టి ఎన్నో ఒడ్డిదుకులను ఎదుర్కొని రాగ మయూరి బిల్డర్స్ ని స్థాపించి దాన్ని అంచెలు అంచెలుగా విస్తరించి నేడు కర్నూల్ జిల్లాలోనే నెంబర్ వన్ వ్యాపారవేత్తగా పేరుపొందారని ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న కూడా అవి ఏవి సంతృప్తిని ఇవ్వక కర్నూల్ జిల్లా ప్రజలకు విద్యార్థులకు విద్యను అందించాలనే ఉద్దేశం తో కె.జె.అర్. ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పది ఎకరాల సువిశాల ప్రాంగణంలో అన్ని రకాల వసతులతో వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఎక్కడ లేని విధంగా సింథటిక్ క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను చిన్న టేకూర్ దగ్గర ప్రారంభించినట్లు వారు వివరించారు. నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ఎంతో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను నియమించి వారి ద్వారా పాఠశాల లో చేరిన విద్యార్థులందరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విభాగాలలో రానించేటట్టుగా మన కె. జే. రెడ్డి తీర్చిదిద్దుతున్నా రని వివరించారు. సునీత భట్టార్య చార్య విద్యార్థులలో మానసిక విద్యా వికాసాన్ని పెంపొందించడంలో మరియు మార్పులకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దడంలో సుమారుగా మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న పేరెంటింగ్ నిపుణురాలు, విద్యావేత్త అని, పిల్లలతో ఏ విధంగా నడుచుకోవాలి అనేది చాలా చక్కగ వివరించడం హర్షించదగ్గ పరిణామమని తల్లిదండ్రులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కె.జే. రెడ్డి, డైరెక్టర్ ఆర్ ఎస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ జస్మిత్ శే డైరెక్టర్ ఆర్ఎస్ రెడ్డి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రఘురాం రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును నిర్దేశించేది ఓటు హక్కే..



**అమలాపురం, మార్చి 31** ప్రజా స్వామ్య మనుగడకు ఓటు వజ్రా యుధమని, గ్రామీణ పట్టణ ప్రాంతా ల్లో ఓటింగ్ శాతం పెంపునకు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఓటు అంటే ఏదో రాజకీయ పార్టీలకు సంబంధిం చిందనే బావన నుంచి బయటపడి. ప్రజాస్వామ్య వ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడే గొప్ప వజ్రాయుధమనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియో గించుకునేందుకు ముందుకు రావా లని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడి,దేశ భవిష్యత్తు ను నిర్దేశించేది ఓటు హక్కేనన్నారు. ఈ అంశాన్ని ప్రజలు గుర్తించాల్సిన ఆవసరం ఎంతగానో ఉందన్నారు. విద్యా సంస్థల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గం లోనూ వినూ త్నంగా ఓటరు జాగృతి కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుంద న్నారు. ప్రస్తుత ఎన్నికల్లో సగటున ఓటింగ్ 85 శాతానికి పెంచాలనే లక్ష్యంతో కృషిచేస్తుస్తున్నామని వెల్లడించారు. ప్రలోభాలు లేని వాతావరణంలో నైతిక ఓటింగ్ ద్వారా ప్రజాస్వామ్యవ్యవస్థ బలోపేతమవుతందని పేర్కొన్నారు. ఓటు హక్కు అమూల్యమైనదని ఎంతో మంది త్యాగాలు, ఎన్నో విప్లవాలు, పోరా టాల ఫలితంగా అ త్యున్నత ప్రజాస్వామ్యం మనకు లభించింద న్నారు. దీన్ని కాపాడుకు నేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఓటు హక్కు వినియోగించు కోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని పేర్కొన్నారు. స్వీప్ కార్యక్రమాలు ద్వారా గత ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయని. అందువల్ల ఈ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం కొనసాగిస్తున్నట్లు వివరించారు. మే 13 న నిర్వహించే పోలింగ్లో అంద రూ ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణలో భాగస్వాములు కావాల ని కోరారు. ప్రజాస్వామ్య ఔన్నత్యా న్ని చాటిచేప్పేలా క్రమబద్ధమైన ఓటరు విద్య ఎన్నికల భాగస్వా మ్యం(స్వీప్) పేరిట పలుఅవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తదనుగుణంగా చైతన్యవంతులై తప్పనిసరిగా ఓటు హక్కును సద్వి నియోగం చేసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థను బలాన్ని చేకూర్చాలన్నా రు ఓటు హక్కు వినియోగం తోనే ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యమ న్నారు. పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ పై ఆసక్తి తగ్గి ఓటింగ్ శాతం తక్కు వగా ఉంటున్న నేపథ్యం లో ఓటింగ్ శాతం పెంపొందించే దిశగా ఓటుహ క్కు వినియోగం ఆవశ్యకత గురించి యువత, పట్టణ ప్రాంతాల్లో వచ్చే సాధారణ ఎన్నికల్లో అందరూ పెద్దఎత్తున ముందుకు వచ్చి ఓటుహక్కును వినియోగించుకో వాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా నమోదైన యువత ఓటు విలువ తెలుసుకొని, దాన్ని సక్రమంగా వినియోగించు కోవడం ద్వారా దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావా లని తెలిపారు. ప్రపం చంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో సార్వత్రిక ఎన్నికలు ఒక పెద్ద పండుగ వంటివ ని, ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొ నాలని సూచించారు. అందరి భాగ స్వామ్యంతోనే ప్రజాస్వామ్యం పరిపుష్టమవుతుందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులకు "ఫ్రెండ్లీ ఓటింగ్" రానున్న సార్వత్రిక ఎన్నికలలో స్నేహపూర్వక వాతా వరణంలో ఓటుహక్కు వినియోగించుకునేలా జిల్లాలో అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్ట ర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపులు సక్రమం గా ఉంచామని, అవసరమైన చోట దివ్యాంగు లకు వీల్ చైర్లను అందుబాటులో ఉంచామన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ డెస్క్, బ్రెయిలీ బ్యాలెట్ షీట్, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుతో పాటు సహాయకుడిని ఉంచేలా ఏర్పాట్లు చేపట్టామన్నారు. 85 ఏళ్లు పైబడిన వారికి, నడవ లేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు హెూం ఓటింగ్, భారత ఎన్నికల సంఘం రూపొం దించిన సెక్ష్యమ్ యాప్ వినియో గంపై ఎన్నికల విధుల్లో ఉన్న అధికా రులు,బూత్ లెవెల్ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ రూపొం దించిన నిబంధనలకు అనుగుణంగా దివ్యాంగులు తమ యొక్క ఓటు హక్కును పరిపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### టిప్పర్ డ్రైవర్‌ని అసెంబ్లీకి పంపాలని చూడటం

# వైయస్ జగన్ తప్పా..



**మంత్రాలయం మార్చి 31 (ఆంధ్రపత్రిక):** చంద్రబాబు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాల నాగిరెడ్డి టిప్పర్ డ్రైవర్‌ని అసెంబ్లీకి పంపాలని చూడటం వైయస్ జగన్ తప్పా అని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాల నాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఏమని చెబుతోంది.దేశంలోని ప్రతి ఒక్కరూ సమానమే. అందరికి సమాన అవకాశాలు.సమాన హక్కులు ఉంటాయి కాని చంద్రబాబు చేసింది ఏంటన్ని ప్రశ్నించారు. పొట్టకూటి కోసం డ్రైవర్ వృత్తిని చేపడితే టిప్పర్ డ్రైవర్ కు టిక్కెట్టు ఇచ్చారు అంటూ అవహేళన చేయడం చంద్రబాబుకే చెల్లింది. టిప్పర్ డ్రైవర్ కు వైయస్ జగన్ టిక్కెట్టు ఇవ్వడం పై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో పెద్ద దుమారాన్నే రేపాయి. అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గానికి వీరాంజనేయులు సాధారణ ట్రక్కు డ్రైవరు ను వైసిపి అభ్యర్థిగా ప్రకటించింది..నిరుపేద దళిత కుటుంబానికి చెందిన సామాన్యుడు కష్టపడి పీ జి. చేశాడు కుటుంబ పోషణ కోసం ట్రక్కు డ్రైవర్‌గా పని చేస్తున్నారు.వీరాంజనేయులలో ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించి జగన్ పిలిచి టిక్కెట్టు ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. 40 ఏళ్ళ రాజకీయం, 14 ఏళ్ళు సీఎంగా పనిచేసిన చంద్రబాబు నిరుద్యోగాన్ని పెంచి పోషించినందునే ఎందరో నిరుపేద దళిత బిడ్డలు ఉన్నత చదువులు చదివి కూడా టిప్పర్ డ్రైవర్లుగా, కూలీలుగా మారిపోయారని.ప్రజలు చంద్రబా బు వ్యాఖ్యల నేపథ్యంలో వీరాంజనేయులను అసెంబ్లీకి పంపడం ద్వారా చంద్రబాబు లాంటి వారికి చెంపపెట్టులాంటి తీర్పు శింగనమల ప్రజలు ఇస్తారని భావిస్తున్నని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

# మీ ఓటుతోనే మీ రాత మార్పు..



**హిందూపురం, మార్చి 31 (ఆంధ్ర పత్రిక):** సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైస్సార్సీపీని గెలిపించాలని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక ఓటర్లను కోరారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురం రూరల్ మండలం పూలకుంట, మరువపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వేణు, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకురాలు మధుమతి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మీ ఇంటి ఆడబిడ్డగా...మీ చెల్లిగా... మీ అక్కగా... మీకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని ఆశీర్వాదించాలని దీపిక ఓటర్లను కోరారు.అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చేసే జగనన్న ప్రభుత్వం మళ్ళీ వస్తేనే అభివృద్ధి సంక్షేమలు కొనసాగుతాయని, ప్రతి ఒక్కరి సంక్షేమం జగనన్న లక్ష్యమని, పేద వర్గాలు బాగుపడాలని లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని వాలంటీర్ వ్యవస్థ ద్వారా సీఎం జగనన్న నిరూపించారన్నారు. అధికారంలోకి రావడానికి చంద్రబాబు గతంలో 600 హామీలు ఇచ్చారని అధికారంలోకి రాగానే మేనిఫెస్టోనే చెత్తబుట్టలోకి వేశాడన్నారు. జగనన్న మన కోసం ఇంటి వద్దకే పరిపాలనను తీసుకొని వచ్చాడని, పిల్లల చదువు కోసం అమ్మ ఒడి పథకం, మా రైతుల కోసం వైయస్సార్ రైతు భరోసా పథకం, వృద్ధులు, వికలాంగులకు 1వ తారీకున సూర్యుడు ఉదయించక ముందే ఇంటి వద్దకే వాలంటీర్ల ద్వారా 3000 రూపాయల పెన్షన్, మహిళల కోసం వైయస్సార్ చేయూత ఈ బీసీ నేస్తం, వైయస్సార్ ఆసరా పథకాలు అందిస్తున్నారన్నారు. ఇంకా చెప్పుకొని పోతే ఇలాంటి పథకాలు ఎన్నో చెప్పినవి మాట తప్పకుండా 99% పథకాలు మా కోసం మా జగనన్న ఇచ్చారన్నారు. కావున ఈ సారి 2024లో జరుగు ఎన్నికలలో మహిళలకు పెద్దపీట వేస్తూ హిందూపురం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వైఎస్ఆర్సిపి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా దీపికను, ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను నిలబెట్టడం జరిగిందని కావున ప్రజలు అత్యంత మెజారిటీతో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# కంటైనర్ కారు డీ మహిళలకు గాయాలు



**బంగారుపాళ్యం-మార్చి 31(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని ఆరోగొండ పై ఓవర్ బ్రిడ్జి వద్ద ఆదివారం చెన్నై పట్టణంటీ నగర్ కు చెందిన 46 సంవత్సరాలు వయసు గల లక్ష్మీ అనే మహిళ తన పెద్ద కుమారుడు విశ్వేశ్వర ను తన వెంట తీసుకుని 5547 అను నెంబర్ గల తన సొంత కారులో మదనపల్లిలోని రిషి వ్యాలీ స్కూల్ లో చదువుచున్న తన చిన్న కుమారుడు అయినా రేవంత్ కు పదవ తరగతి పరీక్షలు పూర్తి అవడంతో తిరిగి ఇంటికి కారులో తన పెద్ద కుమారుడు డ్రైవింగ్ చేస్తూ తీసుకెళ్తుండగా బెంగళూరు చిత్తూరు హైవే పై అరగొండ పై ఓవర్ బ్రిడ్జి మీద సుమారు 12:30 సమయంలో ముందుగా వెళుతున్న 7367 నెంబరు గల కంటైనర్ లారీని వెనుక నుండి వేగంగా ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం జరిగినది సదరు ప్రమాదంలో తన కుమారులు ఇరువురికి స్వల్ప గాయాలు తగిలినది. లక్ష్మీ మహిళకు ఎడమ చేయి ఫ్రాక్చర్ అయి ముఖముపై రక్త గాయంలో తగిలినది.వెంటనే బంగారుపాళ్యం పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని గాయాలతో ఉన్నవారిని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం సిఎంసి హాస్పిటల్కు తరలించినారు అలాగే హైవే రోడ్డు పై ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ క్లియర్ చేసినారు.బంగారుపాళ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కానిస్టేబుల్ నీరాజాక్షులు తెలిపారు.

### బలవంతంతో వైసీపీలో చేరిక మరలా

# స్వచ్ఛందంగా టిడిపిలో చేరిక



**పాలసముద్రం మండలం మార్చ్ 31(ఆంధ్రపత్రిక):** మండలంలో కృష్ణజీమ్మాపురం పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను బాబు నాయుడు, వరాల్ నాయుడు, సుబ్రహ్మణ్యం,చిన్నబ్బా, ఆర్ముగం, లను మండల వైసీపీ నాయకులు పద్మనాభ నాయుడు, మునస్వామి నాయుడు, రవి రెడ్డి, షణ్ముఖ రెడ్డి బలవంతంగా తీసుకొని వెళ్లి డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి వద్ద వైసిపి కండువా కప్పుకోకుంటే మీకు పెన్షన్లు, బియ్యము వస్తుందని లేకుంటే రద్దు చేస్తామని బల వంతంగా కండువా కప్పగా వారు మనస్థాపానికి గురై వారే స్వయంగా పాలసముద్రం మండల టిడిపి కార్యాలయం చేరుకొని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టి బాబు చేతుల మీదుగా ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజ్ సమక్షంలో మరల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిపై

# చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు సరైంది కాదు





**ఎమ్మిగనూరు, మార్చి 31 (ఆంధ్ర పత్రిక):** సింగణమల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి టిప్పర్ డ్రైవర్ రామాంజనేయులును చంద్రబాబు నాయుడు అవహేళనం చేసి అనుచిత వ్యాఖ్యలు సరైంది కాదని లారి ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖయ్యూం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో స్థానిక శిల్పా ఎస్టేట్ నందు పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేష్ అధ్యక్షుడు ఖయ్యూం ఆధ్వర్యం నిరసనలు వెల్లువెత్తాయి. అనంతరం చంద్రబాబు నాయుడు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి సెక్రెటరీ శ్రీను, వైస్ ప్రెసిడెంట్ నారాయణ, బసవరాజు, వేరేష్, వెంకటేష్, గౌస్, రాజహమ్మద్, మొహియుద్దీన్, డ్రైవర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా లారి ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లా డుతూ సింగణమల టిప్పర్ డ్రైవర్ రామాంజనేయులుకువైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేటాయిం చినందుకు టీడీపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కడుపు మంట పుట్టిందన్నారు. దాదాపు నలభై సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు ఇలా మాట్లాడటం సరికాదన్నారు. వాటిని తక్షణమే ఉపసంహ రించుకుని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక చాయ్ వాల దేశ ప్రధానిగా రెండు సార్లు ఏలుతుండగా,మరి టిప్పర్ డ్రైవర్ ఎమ్మెల్యే అయితే తప్పేంటని సూటిగా ప్రశ్నించారు. కనుక తక్షణమే ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

### మృతి చెందిన

# టిడిపి కార్యకర్త భౌతికకాయానికి నివాళులు



**బంగారుపాళ్యం-మార్చి 31(ఆంధ్రపత్రిక):** పూతల పట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం చీకూరుపల్లి గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త సి.రంగనాయకులు భౌతికకాయంను పూతలపట్టు టిడిపి, జనసేన, బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ సందర్శించి నివాళులు అర్పిం చారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.మృతుడి కుటుం బంకు తెలుగుదేశం అండగా ఉంటుందని మురళి మోహన్ భరో సా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కలికిరి మురళీమోహన్,బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాశ్,మండలం క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి.ధరణీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

### పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకర్..



**వి.కోట మార్చి 31(ఆంధ్ర పత్రిక):** పలమనేరు నియోజకవర్గం వి.కోటలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఆదివారం మధ్యాహ్నం నెర్నిపల్లి పంచాయతీ పరిధిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ప్రతి ఇంటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి షర్మిలమ్మ నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం తేవాలని అభ్యర్థించారు. వారు మాట్లా డుతూకేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల రైతు రుణమాఫీ, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, మహిళలకు ప్రతి నెల గృహలక్ష్మి పథకం ద్వారా రూ.8500, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, వృద్ధులకు, వితంతువులకు 4000 ఫించను, వికలాంగులకు 6000, 10 సంవత్సరాల ప్రత్యేక హెూదా, కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాలు, రాష్ట్రంలో 2.25 లక్షల ఉద్యోగాలు, ఉపాధి హామీ పథకంలో కూలీకి ప్రతి రోజూ 400 రూపాయల కనీసవేతనం, నిరుద్యోగ యువతకు భృతి సంవత్సరానికి లక్ష రూపాయలు అందిస్తామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ మెంబర్ బి.ఇనాయతుల్లా ఖాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్ భాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గురివి రెడ్డి, శివన్న, రామక్రిష్ణప్ప, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ జనసేన బీజేపీ కూటమి

# గెలుపుకి కృషి చేయండి



**రాజోలు, మార్చ్ 31, ఆంధ్ర పత్రిక:** అమలాపురం పార్లమెంటు టీడీపీ జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి జీఎం హరీష్ బాలయోగి ప్రచారం మొదలు పెట్టిన అనంతరం కూటమి సమావే శాల్లో పాల్గొంటున్నారు. రాజోలు నియోజకవర్గం, సఖినేటిపల్లి మండలం లోని మోరి, కేశవదాసుపాలెం, సఖినేటిపల్లి లంక, అంతర్వేదిపాలెం, గుడిమూల గ్రామాల్లో ఉమ్మడి నాయకులు, కార్యకర్తలతో సమావేశాలకు హాజరయ్యి భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించారు. సమావేశాల్లో పాల్గొన్న హరీష్ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన బీజేపీ కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు . ఇంకా 42 రోజులే ఉందని, ప్రజలు కోరుకునే ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. గత 5 ఏళ్లలో వైసీపీ పాలన లో అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రం లో నష్టపోయారని హరీష్ విమర్శించారు. ప్రజా సంక్షేమమే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రధాన లక్ష్యమని హరీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజ కవర్గ ప్రాంత టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతలతో ఆడుకుంటున్న కార్యకర్తలు




**అమలాపురం మార్చి 31 ఆంధ్ర పత్రిక :** అమలాపురం రూరల్ ఏ. వేమవరప్పుడు ప్రభాకర్ నగర్ కాలని కి చెందిన కుంచె భీమేశ్వర రావు,రేవు నాని, రేవు సతీష్, ముత్తాబత్తుల మురళి,సాకా గిరి బాబు, సాకా రమణ,కాశీ రాము,నామడి నాని,దోనిపాటి క్రాంతి, దోనిపాటి కొండ,గోడ బాలరాజు,కొల వాసు, దాకారపు రాజారావు, బీర త్రిమూ ర్తులు,బీర రాజులతో పాటు పలువురు ఉదయం అమలా పురం టి.డి. పి అసెంబ్లీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు సమక్షంలో టీడీపీలో చేరారు. సాయంత్రానికి మంత్రంగం నడిచింది. ఇష్టం లేని పార్టీలో మేము ఉండలేము అంటూ సాయంత్రానికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ లో అదే నాయకులు చేరారు. జెడ్.పి.టి.సి పందిరి హరి, సరేళ్ల రామకృష్ణ స్థానిక సర్పంచ్ పందిరి విజయ శ్రీను,బద్దె రామకృష్ణ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అవాక్కయ్యారు.

# ముగ్గురు వాలంటీర్ల తొలగింపు

**అమలాపురం, మార్చి 31, ఆంధ్ర పత్రిక:** అల్లవరం మండలం గుడాల పంచాయతీ పరిధిలో ముగ్గురు వాలంటీర్లను విధుల నుంచి తొలగిస్తూ అధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల28వ తేదీన మంత్రి పినిపే విశ్వరూప్ ఎన్నికల ప్రచారంలోపాల్గొన్న వాలంటీర్లు ములపర్తి నాగార్జున, ములపర్తివెంకటేశ్వరరావు, మోకా రవితేజలను విధుల నుంచితొలగించినట్లు అమలాపురం నియోజకవర్గ ఎన్నికలఅధికారి, ఆర్డిఓ కేశవ వర్ధన్ రెడ్డి తెలిపారు.

# కూటమి పార్టీలకు ఓటమి తప్పదు



**కోరుకొండ, మార్చి 31 (ఆంధ్రపత్రిక) :** కూటమి పార్టీలకు ఓటమి తప్పదని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి వారికి భయం పట్టుకుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిజిసి మెంబర్ జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. కోరుకొండ మండలం గుమ్మలూరు గ్రామంలో స్థానిక వైయస్సార్సిపి నాయకులతో కలిసి ఆమె తనయుడు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కోసం ఈ ఎన్నికలలో మరోసారి విజయాన్ని చేకూర్చి పెట్టాలని కోరుతూ ఆదివారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి ఇవే చివరి ఎన్నికలని ఆమె స్పష్టం చేశారు. రాజనగరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూపించి మాత్రమే ఓట్లు అడుగుతున్నామని, ప్రజలు ప్రలోభాలకు లొంగిపోతారన్న భయం మాకు లేదని అభివృద్ధి చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారని భయం పట్టుకునే వాలంటీర్లను ఎన్నికలకు దూరంగా ఉంచాలని కోర్టులకు వెళ్లి పిటీషన్లు వేశారని తెలియజేశారు. రాజానగరంలోనూ రాష్ట్రంలోనూ వైఎస్ఆర్ పార్టీ విజయం సాధించడం ఖాయం అని ధీమా చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్కా రాంబాబు,మాజీ సర్పంచ్ మట్టా పెద్ద వెంకటేశ్వర్లు, వైయస్సార్ పార్టీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు చీంద్రిం శ్రీహరి వర్మ, ఎంపీటీసీ గొర్రెల లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ తుమ్మల వెంకటరమణ, మాజీ సొసైటీ అధ్యక్షులు చీంద్రిం సత్యనారా యణ చంటిబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు వంక రాజు, కోరుమిల్లి కృష్ణ, రాయుడు కృష్ణ, మరుకుర్తి నాగు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విస్తృతంగా ఆనందరావు ఎన్నికల ప్రచారం



**అమలాపురం మార్చి 31 ఆంధ్ర పత్రిక :** అమలాపురం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఐతాబత్తుల ఆనందరావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబును అధికారులకు తీసుకురావాలని ఓటర్లను ఆయన అభ్యర్థిస్తున్నారు. అల్లవరంవరం మండలఅధ్యక్షులు దెం దుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో తాడి కొన గ్రామకమిటీ అధ్యక్షులు సుంకర వెంకటేశ్వర రావు పమ్మి గాలి దేవుడు మరియు గుడాల గ్రామకమిటీ అధ్యక్షులు పబ్బి రెడ్డి కాశీ విశ్వేశరావు. గోడి సత్తి బాబు లు అధ్యక్షత అమలాపురం మాజీ శాసన సభ్యులు మరియు నియోజకవర్గం ఇంచార్జ్ అమలాపురం నియోజకవర్గం తెలుగు దేశం జనసేన బి.జె. పి ఉమ్మడి అభ్యర్థి శ్రీ అయితా బత్తుల ఆనందరావు గారు ఇంటి ఇంటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాఅధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మినారాయణ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి పెచ్చేట్టి చంద్రమౌళి తెలుగు యువత నాయకులు చెరుకూరి సాయిరాం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు గోసంగి స్థలిన్ బాబు అరిగెల నానాజీ మల్లు ల పోలయ్య నడిం పల్లి సుబ్రహ్మణ్యం రాజు కొల్లు విష్ణు మూర్తి మట్టా మహాలక్ష్మి ప్రభాకర్ బొర్రా ఈశ్వరావు చీకట్ల ఏసు బాబు సాధనాల రమేష్ సాధనాల నాగ నాగబాబు జనసేన నాయకులు. సుధా చిన్నా పిండి రాజా.ఆకుల బుజ్జి మహా దశ నాగేశ్వరావు శిరింగు సత్యనారాయణ సాధనాలగోవిందరాజు. ములపర్తి వెంకటరమణ గంధం పల్లంరాజు పోలిశెట్టి నాయుడు తాటికాయల సుదీర్ పసుపు లేటి బాలయ్య పోలి శెట్టి భాస్కరావు.. నాయకులు పోలి శెట్టి బాబులు నూకల రమణ కలవ్వ కొలను మణి కంఠ రాకుర్తి గణ నూకల చిన్నారి అయినవిల్లి ఏసు రత్నం పెద పూడి వెంకటరావు మెడిద పద్మానభం కోప్పుల సత్తిబాబు షేక్ హుస్సేన్ నల్లా స్వామి చిక్కాల గణేష్ దున్నాలదుర్గ ఆకేటి పెద్ద గోలకోటి చిన్నా వేగి రాజు వెంకటర్రాజు కడలి వెంకటేశ్వర రావు డాట్ల గోపిరాజు ఈత కోటనాగేశ్వరావు పోతుల నాగ రాజు అధికారి బాబ్జి భాస్కర్ల రామ కృష్ణ కొప్పుల బాబీ మంతెన సురేష్ రాజు కడలి శ్రీను వస్కా గౌతమ్ కొల్లి విష్ణుమూర్తి గెద్దాడ శ్రీను పచ్చి మాల ఏడు కొండలు ముత్యాల బాబీ అల్లూరి గోపాల కృష్ణ రాజు వేగి రాజు శ్రీను రాజు పోతుల అప్పారావు ముత్తా బత్తుల రాంబాబు. చింతా శ్రీను యిస కొను సాంబ తోట నరసింహరావు అయితా బత్తుల శ్రీను ఉంధిర్తి ఏడు కొండలు దాకారపు అభిమాన్యుడు పులిమే ఏడు కొండలు ములపర్తి వెంకటరమణ ముత్తా బత్తుల రమణ..ములపర్తి జయ తీరావు కోప్పడి నాగరాజు చిట్నీడి దానయ రాయుడు రాంబాబు నార్గవశ్రీను కోసూరి రాము బళ్ళ సత్యనారాయణ కడలి దేవి ప్రసాద్ గూడూరి పెదబాబు పరసా కిరణ్ కడలి కైరం రాము కడలి సత్యనారాయణ రాయపు రెడ్డి సూరిబాబు నల్లా సుబ్బారావు గుమ్మళ్ళ చిన్నా గంధం శ్రీను పోతుల బుజ్జి బుడితి రాజు కాటర్రు కృష్ణ గుంపిని గణే ష్ పెమ్మి రెడ్డి సురేష్ అయితా బత్తుల అజయ్ పరమట శరత్ నంద్యాల దొరబాబు వడ్డీ రాంబాబు కుంచెరమేష్ గిడ్ల వెంకటేష్ యాళ్ల సుదీర్ అయితా బత్తుల శివ నల్లా మల్లి బాబు కుంచ సుబ్రహ్మణ్యం రంకి రెడ్డి అబ్బులు కైరం సత్తిబాబు కుంచెరవి రంకి రెడ్డి శ్రీను చాటకళ్ల రామారావు మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలుగోన్నారు.

# బిజెపికి ఓటమి ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తల గాయం నుంచి కోలుకున్న మమతా బెనర్జీ అనంతరం తొలి సారి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వివాదాస్పద మహిళా నేత, పశ్చిమ బెంగాల్ కృష్ణానగర్ లోక్‌సభ టీఎంసీ అభ్యర్థి మహువా మొయిత్రా తరుపున ప్రచారం చేశారు. ఈ ఎన్నికల ర్యాలీలో 'బీజేపీ 400 కి పైగా లోక్‌సభ స్థానాల్లో గెలుస్తామని అంటోంది. ముందుగా 200 సీట్ల బెంచ్‌మార్క్‌ను దాటాలని నేను బీజేపీకి సవాల్ చేస్తున్నాను. 2021 పశ్చిమ బెంగాల్ 294 అసెంబ్లీ స్థానాలకు గాను 200పైగా సీట్లు గెలుస్తామని బీజేపీ ప్రగల్భాలు పలికింది. కానీ 77 సీట్లతో సరిపెట్టుకుందని' ఎద్దేవా చేశారు.

# లిక్కర్ స్కాంలో ఈడి దూకుడు

(మొదటిపేజీ తరువాయి)

ఆశ్రయించనున్నారు. పలు నివేదికల ప్రకారం.. లిక్కర్ కేసు విచారణ నిమిత్తం ఈడీ అధికారులు సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత ల్యాప్‌ట్యాప్, డెస్క్‌ట్యాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. వాటితో పాటు మరో నాలుగు ఫోన్‌లను జప్తు చేశారు. ఆ సమయంలో ఫోన్‌లు స్విచ్ఛాఫ్ చేసి ఉన్నాయి. అయితే విచారణ సమయంలో ఆ ఫోన్‌ల పాస్‌వర్డ్‌లను చెప్పేందుకు కేజ్రీవాల్ ఒప్పుకోలేదు. దీంతో ఈడీ అధికారులు కేజ్రీవాల్ ఫోన్ లాక్‌లను ఓపెన్ చేయించేందుకు యాపిల్ సంస్థను సంప్రదించనున్నట్లు సమాచారం. గత గురువారం కేజ్రీవాల్ కస్టడీని పొడిగించాలని ఈడీ ఢిల్లీ రూస్ అవెన్యూ కోర్టును కోరింది. తమ రిమాండ్‌లో ఉన్న కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదని కోర్టుకు తెలిపింది. 'కేజ్రీవాల్ నుండి రికవరీ చేసిన మొబైల్ ఫోన్ పాస్‌వర్డ్‌ను వెల్లడించలేదు. అతను సహకరించక పోతే, మేం ఆ ఫోన్‌లను (సాంకేతికంగా) తెరవాల్సి ఉంటుంది. మేం అడిగిన ప్రశ్నలకు నేరుగా సమాధానం ఇవ్వడం లేదు. కాబట్టి, కేజ్రీవాల్ రిమాండ్ పొడిగించాలని కోర్టును కోరింది. దీంతో కోర్టు ఏప్రిల్ 1వరకు పొడిగించింది. రేపటితో కేజ్రీవాల్ ఈడీ రిమాండ్ ముగియనుంది. ఈలోపే కేజ్రీవాల్ మద్యం పాలసీ కేసుకు సంబంధించి ఆధారాల్ని సేకరించేందుకు ఈడీ సిద్ధమైంది. కేజ్రీవాల్ ఐఫోన్ పాస్‌వర్డ్‌లను ఓపెన్ చేసి ఆధారాల్ని సేకరించేందుకు యాపిల్ సంస్థను ఆశ్రయించింది. ఫోన్‌లో ఆప్ 'ఎన్నికల వ్యూహం' ఎన్నికలకు ముందు పొత్తుల వివరాలను ఈడీ గోప్యంగా ఉంచనుంది.

# మోదీ అవి గుర్తు చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

తమను తాము రామభక్తులుగా అనుకుంటున్నారు. వారు ఒక భ్రమలో ఉన్నారని నేను నమ్ముతున్నాను" అని వ్యాఖ్యానించారు. పురాతన ఇతిహాసం 'రామాయణం'లోని సందేశాన్ని ప్రియాంక గాంధీ గుర్తు చేశారు. రాముడు సత్యం కోసం పోరాడుతున్నప్పుడు, అతనికి వనరులు లేవు, రథం కూడా లేదు. రావణునికి రథం, వనరులు, సైన్యం అన్నీ ఉన్నాయి. కానీ రాముడు రావణుని ఓడించాడు అని అన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ కనుమరుగవుతుంది, కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

# పింఛన్ల పంపిణీపై కీలక ఉత్తర్వులు

(మొదటిపేజీ తరువాయి)

అయ్యాయి. వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల కమిషన్ ఆదేశించడంతో గ్రామ, వార్డు సచివాలయాల్లో పెన్షన్లు పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీకి ప్రత్యామ్నాయ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో గ్రామ, వార్డు సచివాలయంలోని పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించారు. పెన్షన్ లబ్ధిదారులు ఆధార్ కార్డు, బయో మెట్రిక్ ఆధారంగా పెన్షన్ పంపిణీ చేయనున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు ఇంటింటికి పెన్షన్ పంపిణీ విధానం నిలిపివేయనున్నారు. ఏప్రిల్ 3 నుంచి సచివాలయంలో పెన్షన్ పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేశారు.

# బాబుది మోసపూరిత రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, వాలంటీర్ల వ్యవస్థతో ప్రభుత్వ పథకాలను నేరుగా ఇంటింటికీ అందుతున్నాయన్నారు. వాలంటీర్ల వ్యవస్థను దెబ్బతీయడానికి చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. "చంద్రబాబుది మోసపూరిత రాజకీయం. ఒక రాజకీయ పార్టీ వ్యవహరించే తీరు ఇదేనా?. చంద్రబాబు ఒరిజినల్ క్యారెక్టర్ చూపిస్తు న్నారని సజ్జల దుయ్యబట్టారు. "వాలంటీర్లపై చంద్రబాబు పూటకో మాట మాట్లాడుతున్నాడు. పేదలకు మేలు చేసే వ్యవస్థ అంటే చంద్రబాబు గిట్టదు. నిమ్మగడ్డ రమేష్ చంద్రబాబు తరపున పనిచేస్తు న్నారు. సిటిజన్ ఫర్ డెమొక్రసీలో ఉండేది చంద్రబాబు మనుషులే. తానొస్తే ఈ వ్యవస్థలు ఏమీ ఉండవని చంద్ర బాబు మేసెజ్ ఇచ్చారు. వాలంటీర్ వ్యవస్థ చంద్రబాబు పడితే 2.5 లక్షల జలగలు తయారయ్యేవి. చంద్రబా బుకు ఇంగిత జ్ఞానం కూడా లేదు. వృద్ధులకు, వికలాంగులను ఇబ్బంది పెడితే మీకు ఏమొస్తుంది. చంద్రబాబు విజ్ఞత కలిగిన రాజకీయ నాయకుడు కాదు" అంటూ సజ్జల ధ్వజమెత్తారు.

# వాస్తవాలు మాట్లాడాలి

(మొదటిపేజీ తరువాయి)

చేస్తోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. వైకాపా నేతలు ఎన్నికల సంఘం ఆదేశా లను వక్రీకరించి వాలంటీర్లకు వాయిస్ మెసేజ్లు పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా నేతలు ఫిర్యాదు చేయడం వల్లే పింఛను పంపిణీ నిలిపివేసినట్లు పెన్షన్ దారులకు చెప్పాలని ఆదేశాలిచ్చారని మండిపడ్డారు. పింఛన్ల రూపంలో ఇవ్వాల్సిన రూ.2వేల కోట్లను బిల్లుల రూపంలో సీఎం జగన్, మంత్రి బుగ్గన తమ అస్మదీయులకు చెల్లించారన్నారు. ఖజానాలో డబ్బు లేకుండా చేసి ఇప్పుడు తమపై అభాండాలు వేస్తున్నారని విమర్శించారు.

# జగన్ కొనసాగడం అవసరమా..?

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నా బీసీ అనేది జగన్ పెదాలపై తప్ప గుండెల్లో లేదని దుయ్యబట్టారు. విజయ వాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీసీలపై కనీస సానుభూతి లేని ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి కొన సాగడం అవసరమా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపైనా రూ. 2లక్షల రుణ భారం ఉంద న్నారు. ఇవన్నీ చాలవన్నట్టుగా సచివాలయం, రాష్ట్రంలో గనులు కూడా తనఖా పెడుతున్నారని విమర్శిం చారు. పైగా ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టకూడదని రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా? అని ఎదురు ప్రశ్నిస్తు న్నారని మండిపడ్డారు. మద్యం నియంత్రణ అని చెప్పి.. ఏరులై పారించారని ధ్వజమెత్తారు.

# ఉద్యోగాలకు ప్రాధాన్యత ఇస్తాం..

**అమరావతి,మార్చి 31 (ఆంధ్రపత్రిక):** తెదేపా, జనసేన కూటమి అధికారంలోకి రాగానే పాత ఇసుక విధానాన్ని తీసుకొస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. మైనింగ్ విభాగంపై విచారణ కమిటీ వేస్తామని చెప్పారు. ఆదివారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని అన్నపూర్ణ రెసిడెన్సీలో స్థానికులతో ఆయన సమావేశమై మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో తొమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. ఇంటి పన్ను, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తాము తగ్గిస్తామని హామీ ఇచ్చారు. అక్రమ మద్య నియంత్రణ పాలసీని తీసుకొస్తామని, వ్యవసాయ ఆధారిత ఉద్యోగాలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. సీఎం జగన్ రాజకీయాలు వదిలి సినిమాల్లోకి వస్తే ఆస్కార్తో పాటు భాస్కర్ అవార్డులు వస్తాయని ఎద్దేవా చేశారు. సొంత బాబాయిని హత్య చేసి ఆ నెపాన్ని కుటుంబ సభ్యులపై వేసిన మహానటుడని లోకేశ్ విమర్శించారు. కేంద్ర హోంశాఖ లోకేశ్‌కు జెడ్ కేటగిరీ భద్రత కల్పించిన నేపథ్యంలో ఈ సమావేశానికి సీఆర్పీఎఫ్ (వీఐపీ వింగ్) సిబ్బంది ఆయన వెంట వచ్చారు.

# మార్కాపురంలో 'ప్రజాగళం'

(మొదటిపేజీ తరువాయి)



నూకసాని బాలాజీ, రాష్ట్ర ఉపధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ అభ్యర్థి దామచర్ల జనార్దన్‌రావు, కనిగిరి శాసనసభ అభ్యర్థి డా. ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం శాసన సభ అభ్యర్థి ఎరిక్షన్ బాబు, కొండపి శాసనసభ అభ్యర్థి డోల బాల వీరాంజ నేయ స్వామి, దర్శి శాసనసభ అభ్యర్థి శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి కడియాల, ఒంగోలు ఇంచార్జి షేక్ రియాజ్ మరియు పలువురు టి.డి.పి. కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడే ఎన్నికలు



(మొదటిపేజీ తరువాయి)

గుప్పించారు. అరవింద్ కేజ్రీవాల్ ఈడీ అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ రాంలీలా మైదానంలో ఇండియా కూటమి లోక్‌తంత్ర బచావో (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి) పేరుతో చేపట్టిన ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈవీఎంలు, మ్యాచ్ ఫిక్సింగ్, సోషల్ మీడియా, మీడియాపకై ఒత్తిడి పెంచటల చేయకుండా బీజేపీ కనీసం 400 సీట్లు గెలవలేదని అన్నారు. అలా చేయకుండా ఉంటే బీజేపీ కనీసం 180 సీట్లు కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు. 'ఐపీల్ మ్యాచ్‌ల్లో అంపైర్లపై ఒత్తిడి పెంచి, ప్లేయర్లను కొనుగోలు చేసి.. కెప్టెన్లు మ్యాచ్ గెలుస్తారు. దీన్ని క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ అంటారు. రాజకీయాల్లోకూడా అలాగే.. లోక్ సభ ఎన్నికల్లో ముందు మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతుంది. అంపైర్లు ప్రధాని మోదీని ఎంచుకుంటారు. ఇద్దరు ప్లేయర్లను మా టీం నుంచి అరెస్ట్ చేస్తారు. పేదల నుంచి రాజ్యాంగాన్ని లాక్కోవడానికి ప్రధాని మోదీ, కొంతమంది ధనవంతులు కుట్రతో మ్యాచ్ ఫిక్సింగ్ చేస్తున్నారు' అని రాహుల్ గాంధీ సెటైర్లు చేశారు. 'ఇవి సాధారణ ఎన్నికలు కావు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే ఎన్నికలు. భారీ మద్దతు ఓట్లు వేయకపోతే...వాళ్లు(బీజేపీ) మ్యాచ్ ఫిక్సింగ్ చేసి మరీ గెలుస్తారు. అప్పుడు రాజ్యాంగాన్ని నాశనం చేస్తారు. రాజ్యాంగం అనేది ప్రజల గొంతుక. ఏదోరోజు ఆ రాజ్యాంగం కనుమరుగు చేస్తారు. అప్పుడు దేశం కూడా నాశనం అవుతుంది' అని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ థాక్రే, కాంగ్రెస్‌నేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, శివసేన ఎంపీ సంజయ్ రౌత్, ఎన్సీపీ( శరద్ చంద్ర పవార్) అధినేత శరద్ పవార్, జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ పాల్గొన్నారు.

**ఆ రెండు పార్టీలు విషం లాంటివి: ఖర్గే కీలక వ్యాఖ్యలు**

దేశంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన ఇండియా కూటమి బహిరంగసభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ..బీజేపీ, ఆర్ఎస్ఎస్ పార్టీలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో బీజేపీ నియంత పాలన సాగిస్తోంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రెండూ విషం లాంటివి. ఆ విషాన్ని రుచి చూస్తే.. ప్రాణాలు కోల్పోవడం ఖాయమని అన్నారు. బీజేపీ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయకూడదనే ఉద్దేశ్యంతో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. మీకు ప్రజాస్వామ్య పాలన కావాలా? నియంతృత్వ పాలన కావాలా.. మీరే తేల్చుకోవాలి. నియంతృత్వానికి మద్దతిచ్చే బీజేపీ పార్టీని దేశం నుంచి తరిమి కొట్టాలి అని ఖర్గే అన్నారు. సభలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యం కోరుకునే వారు చేతులెత్తండి.. అనగానే అంతా చేతులెత్తారు.

# కటకటాల్లోకే అవినీతి పరులు..

**ఎన్నికల ప్రచారంలో మోదీ ఘాటు విమర్శలు**





**మీరట్, మార్చి 31 :** ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్ మీరట్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రాబోయే ఎన్నికలు ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం కోసం కాదని 'వికసిత్ భారత్' కోసమని అని అన్నారు. 'గత 10 ఏళ్లలో అవినీతికి వ్యతిరేకంగా మేం తీసుకున్న చర్యల్ని దేశం మొత్తం చూసింది. పేదల సొమ్మును దోచుకోకుండా మేం భరోసా ఇచ్చాం. అందుకే అవినీతిపరులు ఈ రోజు కటకటాల వెనుక ఉన్నారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికలు అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఎన్డీయేకు అవినీతిపరులను కాపాడే ప్రతిపక్షానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని సూచించారు. నేను అవినీతి పరు లను మాత్రమే విచారించడం లేదు. నా దేశ ప్రజలను ఎవరు దోచుకున్నారో, నా ప్రజల దోచుకున్న సంపదను తిరిగి వారికి చెందేలా చూడడమే అని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. బీజేపీ ఇప్పటికే మూడోసారి గెలుపు కోసం సన్నాహాలు ప్రారంభించింది. రాబోయే ఐదేళ్ల కోసం మేము రోడ్‌మ్యాప్‌ను రూపొందిస్తున్నాము. మొదటి 100 రోజుల్లో మనం ఎలాంటి ప్రధాన నిర్ణయాలు తీసుకోవాలనే దానిపై వేగంగా పని జరుగుతోంది' అని మోదీ అన్నారు. గత 10 సంవత్సరాలలో, మీరు అభివృద్ధి ట్రైలర్ మాత్రమే చూశారు. అసలు అభివృద్ధి ముందున్నదన్న మోదీ.. ఈ సారి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

# అవనిగడ్డ..జనసేన అడ్డా

## జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్ ఖరారు..?



**అమరావతి, మార్చి 31 (ఆంధ్రపత్రిక):** నేడు మండలి బుద్ధ ప్రసాద్ జనసేనలో చేరే అవకాశం ఉంది. అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్‌ను జనసేన ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

# అందరూ కలిసి పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ముగిసే వరకు క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలని కోరారు. వర్మ త్యాగం గొప్పదన్న పవన్.. ఆయన ఉన్నత స్థానంలో ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు. "నేను రాష్ట్ర ప్రజల కోసం తగ్గాను. చంద్రబాబు చాలా అనుభవజ్ఞుడు. అందరూ కలిసి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడింది. చంద్రబాబుని జైల్లో పెట్టినప్పుడు తెలుగు తమ్ముళ్ల బాధ నన్ను కదిలించింది. తెదేపా ఎంతో సమర్థవంతమైన పార్టీ. స్ట్రక్చర్ కలిగిన పార్టీని నడపడం అంత సులువు కాదు. జనసేన దగ్గర స్ట్రక్చర్ లేదు కానీ బలం ఉంది. ఆ బలం స్ట్రక్చర్ కలిసి ముందుకు వెళితేనే రాష్ట్రాన్ని కాపాడుకోగలం. ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. నా కోసం పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తన సీటు త్యాగం చేసి నా గెలుపునకు సహకరిస్తాననడం శుభ పరిణామం. చంద్రబాబు చెప్పారు నేను చేస్తా.. అని ఒకే మాట చెప్పారు. ఒంటరిగా పోరాడి గెలిచే దమ్మున్న నాయకుడు వర్మ. కానీ, రాష్ట్రం బాగుపడాలని మంచి ఉద్దేశంతో ఆయన సీటు త్యాగం చేయడం శుభ పరిణామం. తెదేపా, భాజపా హక్కులకు, రాజకీయ మనుగడకు ఇబ్బంది లేకుండా పనిచేస్తాం. జనసేన, తెదేపా నాయకుల మధ్య ఏమైనా ఇబ్బందులు ఉంటే సర్దుకుపోవాలి. పిఠాపురంలో నా గెలుపు చరిత్రలో నిలిచిపోవాలి. ఆ బాధ్యత వర్మకు అప్పగిస్తున్నా" అని పవన్ అన్నారు.

# కూటమిదే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలంతా చర్చించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మేలు చేసే పార్టీ ఏదో.. నష్టం చేసే పార్టీ ఏదో బేరీజు వేయాలనికోరారు. "ఎక్కువ పేదరికం ఉండే డివిజన్ మార్కాపురం. మార్కాపురానికి నీరు ఇవ్వాలనే వెలిగొండకు భూమిపూజ చేశా. మేం ఉంటే 2020కే ఈ ప్రాంతానికి సాగునీరు వచ్చేది. వెలిగొండ పూర్తయితే 15 లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చేది. వెలిగొండలో పెండింగ్లో ఉన్న 20శాతం పనులు పూర్తి చేయలేకపోయారు. వెలిగొండ భూనిర్వాసితులకు పరిహారం ఇచ్చారా? పూర్తి కాకుండానే ఆ ప్రాజెక్టును జగన్ ప్రారంభించారు. మేం అధికారంలోకి వచ్చాక పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తాం. రామాయపట్నం పోర్టుకు అన్ని అనుమతులు తెచ్చాం.. వైకాపా ప్రభుత్వం వచ్చాక పోర్టు పనులు ఆగిపోయాయి. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. సంక్షేమ పథకాలను 1983లోనే ఎన్టీఆర్ ప్రారంభించారు. జగన్.. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేశారు. సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇచ్చి రూ.100 దోచుకున్న ఈ ముఖ్యమంత్రి. సంపద సృష్టిస్తాం, ఆదాయం పెంచుతాం. పెంచిన ఆదా యాన్ని పేదలకు పంచుతామని హామీ ఇస్తున్నా. అప్పులు తెచ్చే ముఖ్యమంత్రి కావాలా? సంపద సృష్టించే ముఖ్యమంత్రి కావాలా? ప్రజలే కట్టాలి. కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పారు. ఎన్నికల తర్వాత కేంద్రం వద్ద మెడలు దించారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతాన న్నా.. చేశారా? ఏటా జాబ్ క్యాలెండర్ అన్నారు ఇచ్చారా? అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేస్తా" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

# అద్వానీకి అత్యున్నత పౌర పురస్కారం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రపతితో పాటు ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు తదితరులు అద్వానీ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**రాజకీయాల్లో కీలక పాత్ర :** ఎల్‌కే అద్వానీ రాజకీయాల్లో ఏడు దశాబ్దలపైగా కీలకంగా పని చేసి దేశానికి సేవలందించారని రాష్ట్రపతి పేర్కొన్నారు. '1927లో కరాచీ (ప్రస్తుతం పాక్?లో ఉంది) జన్మించిన ఆయన 1947 దేశ విభజన సమయంలో భారత్?కు వలస వచ్చారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడవేసినప్పుడు దాని నుంచి రక్షించడంలో కీలకంగా వ్యవహరించారు' అని ఎక్స్ ?వేదికగా తెలిపారు. 1977–1979 వరకు అద్వానీ కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రిగా పనిచేశారు. 1999 నుంచి 2004 వరకు హోంమంత్రిగా, 2002 నుంచి 2004 వరకు దేశ ఉప ప్రధానిగా పని చేశారు. 1986 – 1990, 1993– 1998, 2004 నుంచి 2005 వరకు బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నారు.

# రుణమాఫీ హామీ ఏమైంది..?

**సూర్యాపేట,మార్చి 31 (ఆంధ్రపత్రిక):** కేవలం వంద రోజుల్లోనే తెలంగాణ అస్తవ్యస్తంగా తయారైందని, ఈ వంద రోజుల్లో రెండు వందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఆదివారం నిర్వహించిన పొలం బాటలో భాగంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అనంతరం సూర్యాపేటలో కేసీఆర్ విలేకరులతో మాట్లాడారు. పెట్టుబడిపెట్టి నష్టపోయామని రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారన్నారు. తమకున్న సమాచారం ప్రకారం రాష్ట్రంలో 15 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని చెప్పారు. ఇది వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. మూడు నెలల్లోనే ఈ పరిస్థితంటే రాబోయే రోజుల్లో ఏం జరగనుందనే భయం ప్రజల్లో ఏర్పడిందన్నారు. 'చీఫ్ మినిస్టర్ వేర్ ఆర్ యూ స్లీపింగ్' అని ప్రశ్నించారు. డిసెంబర్ 9న చేస్తానన్న రైతు రుణమాఫీ ఏమైందో చెప్పాలన్నారు. డిసెంబర్ 9 వెళ్లి ఎన్నిరోజులైందని నిలదీశారు. ప్రభుత్వాన్ని తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు. 'రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ అసమర్థత, తెలివితక్కువతనమే ఈ పరిస్థితికి కారణం. రైతులు నష్టపోతే ప్రస్తుత ప్రభుత్వంలో పట్టించుకునేవాడు దిక్కులేడు. ఎండిపోయిన పంటలపై నివేదిక తెప్పించుకుని వెంటనే నష్టపరిహారం చెల్లించాలి. ఇచ్చే వరకు బీఆర్ఎస్ ఊరుకోదు. వెంట పడతాం. మెడలు వంచుతాం. ఒకరిద్దరని గుంజు కుని చిల్లర రాజకీయాలు చేయడం కాదు. ఎండిన పంటలకుగాను రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. మూడు నెలలు ఓపిక పట్టి నాలుగో నెలలో మాట్లాడుతున్నాం. వాగ్దానాలు నెరవేర్చేదాకా వదిలిపెట్టేది లేదు. రైతులకు రూ.500 బోనస్, రుణమాఫీ ఇతర హామీలపై దీక్షలు, ధర్నాలు చేస్తాం. నీళ్లిస్తామంటే నమ్మి పంటలు వేశామని రైతులు పొలంబాటలో నాతో చెప్పారు. రైతు బాగుండాలన్న ఉద్దేశంతో మా హయాంలో నీరు, 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా, పెట్టుబడి సాయం చేశాం. కొనుగోలు కేంద్రాలు, రైతు బీమా అమలు చేశాం. 2014లో 30–40 లక్షల టన్నుల ధాన్యం కూడా పండకపోయేది. కానీ ఆ తర్వాత మూడు కోట్ల టన్నుల ఉత్పత్తి సాధించాం. త తక్కువ కాలంలో రైతులు బాధపడతారు అనుకోలేదు. జనగామ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో ఎండిన పంటలను పరిశీలించాం. కన్నీరు మున్నీరుగా రైతులు విలపించారు. నీళ్ళు ఇస్తామని ముందు చెప్పారు, కానీ ఇప్పుడు ఓట్లు వేయించుకొని నీళ్ళు ఇవ్వలేదు. ముందే తెలిస్తే ఓట్లు వెయ్యకపోయే వాళ్లమంటున్నారు. రైతులకు కావాల్సింది నీళ్ళ, పెట్టుబడి సాయం, 24 గంటల కరెంట్, పంట కొనుగోలు చేయటం. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ వచ్చిన తెలంగాణలో మళ్లీ రైతు ఆత్మహత్యలు పెరిగాయి. రాజకీయనాయ కులు రాష్ట్రం మేలు కాంక్షించాలి. రాజకీయాలన్నప్పుడు గెలుపు ఓటములు సహజం. స్వల్ప కాలంలో ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది. రైతులు ఆత్మహత్య చేసుకునే దుస్థితి వస్తుందని కలలో కూడా అనుకోలేదు. హైదరాబాద్‌లో నీటి కటకట ప్రారంభం అయ్యింది. నీటి ట్యాంకర్‌లు కొనుక్కునే దుస్థితి హైదరాబాద్ ప్రజలకు వచ్చింది. మా హయాంలో తెలంగాణలో బిందె పట్టుకున్న ఆడబిడ్డ కనిపించలేదు. ఇప్పుడు నీళ్ల ట్యాంకర్లు ఎందుకు కనిపిస్తున్నాయి. మళ్లీ స్టెబిలైజర్లు, ఇన్వర్టర్లు, కన్వర్టర్లు కొనుక్కునే పరిస్థితి వచ్చింది. న్యూయార్క్, లండన్ లో కరెంట్ పోతుంది కానీ తెలంగాణ లో పోదు అనే స్థాయికి తెచ్చా' అని కేసీఆర్ చెప్పారు. ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ మాట్లాడుతుండగా కరెంటు పోయింది. దీనికి స్పందించిన కేసీఆర్ కరెంటు ఇట్లా వస్తూ పోతుందన్నారు.



# జగన్ చేసింది గోరంత... చెప్పుకునేది కొండంత..

## 85 శాతం హామీలు అమలు చేయలేదు

**లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్ వన్‌లో ఎన్నికల ప్రచారం**

**ఇంటింట ప్రచారంలో పాల్గొన్న శివనాథ్, బొండ ఉమా**

**సెక్టార్ వన్‌లో కమ్యూనిట్ హాల్ నిర్మాణంకు హామీ**

**టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**విజయవాడ, మార్చి 31 (ఆంధ్రపత్రిక) :** అమరావతి రాజధానిగా వుండాలన్నా, యువతకి ఉద్యోగ అవకాశాలు లభించాలన్న టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రావాలి..చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని బిజెపి, జనసేన బలపరిచిన విజయవాడ పార్లమెంట్ టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 32వ డివిజన్ లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్ -1 వన్‌లో శివనాథ్, సెంట్రల్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వర రావు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టో వివరించ టంతోపాటు..రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఆరాచకాలను ఎండగట్టి...సైకిల్ గుర్తుపై ఓటు వేసి...బిజెపి, జనసేన, టిడిపి కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు. ముందుగా సెక్టార్ వన్‌లోని ఆంజనేయస్వామి దర్శనం చేసుకున్న అనంతరం ప్రచార కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్ -1 వోనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున కమిటీ సభ్యులు ..ఫంక్షన్స్ చేసుకోవటానికి కమ్యూనిటీ హాల్ కావాలని కోరారు. అధికారంలో రాగానే కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, బొండా ఉమా గారితో పాటు కాలనీవాసులందరికీ అండగా వుంటానని శివనాథ్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఈ ఐదేళ్లలో 99 శాతం హామీలు చేసినట్లు చేసుకుంటున్న



ప్రచారం అంతా అబద్దం..జగన్ ఇచ్చిన హామీల్లో 85 శాతం హామీలు అమలు చేయలేదు..చేసింది గోరంత అయితే...చెప్పుకునేది కొండంతగా వుంది జగన్ వ్యవహారమని ఎద్దేవా చేశారు. అమరావతి రాజధాని నిర్మాణం జరిగి రాష్ట్ర అభివృద్ధి పథంలో పరుగులు పెట్టాలన్నా,,యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లకుండా...ఈ రాష్ట్రంలోనే ఉద్యోగాలు చేసుకోవాలంటే...అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి జనసేన, బిజెపి, టిడి పి కూటమి అభ్యర్థుల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో సెక్టార్ వన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ గారు, సెక్రటరీ బాబురావు గారు, ట్రెజరీ పూర్ణచంద్రరావు గారు,, 32వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ పరుసు నగేష్, టిడిపి నాయకులు న్యాయవాది, డి.మనోహర్ గారు, ఆర్యవైశ్య సంఘం స్టేట్ సెక్రటరీ దర్శి వాసు, జి.రాజేష్‌రెడ్డి, మస్తాన్ వలీ గారు, నాగేశ్వరరావు గారు, రవి గార్లతోపాటు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి పాలిసెట్ ప్రవేశపరీక్షకు రాష్ట్ర వ్యాప్త ఉచిత శిక్షణ

**సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి**

**అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ఏప్రిల్ 25 వరకు నిరవధికంగా క్లాసులు**

**పాలిటెక్నిక్ ప్రవేశాల పెంపు లక్ష్యంగా ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ**



**విజయవాడ, మార్చి 31 (ఆంధ్రపత్రిక) :** పాలిటెక్నిక్ ప్రవేశాల పెంపు లక్ష్యంగా పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష కోసం ఏప్రిల్ 1వ తేదీ నుండి విద్యార్థులకు సమగ్ర శిక్షణ అందించనున్నట్లు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. 2023 - 2024 విద్యా సంవత్సరంలో పదవతరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులతో పాటు, సప్లిమెంటరీ పరీక్షలలో పదవతరగతి పాసైన వారికి సైతం ఉచిత శిక్షణకు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే అయా ప్రభుత్వ, ప్రవేటు పాలిటెక్నిక్ లలో ఉచిత శిక్షణ కోసం వేలాదిగా విద్యార్థులు నమోదు అయ్యారని, సోమవారం కూడా ఆసక్తి ఉన్నవారు అయా కళాశాలల ప్రిన్సిపల్స్ ను సంప్రదించవచ్చున్నారు. 87 ప్రభుత్వ పాలిటెక్నిక్స్, 182 ప్రైవేటు పాలిటెక్నిక్స్‌లలో ప్రారంభమయ్యే తరగతులు ఏప్రిల్ 25వ తేదీ వరకు నిర్వహిస్తామని నాగరాణి పేర్కొన్నారు. తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాలలో సిద్ధం చేసిన ఉచిత పాలిసెట్ కోచింగ్ మాటీరియల్‌ను హాజరయ్యే ప్రతి ఒక్క విద్యార్థికి అందిస్తామన్నారు. ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు సాగే శిక్షణలో రెండు గంటల పాటు గణితం, ఒక గంట భౌతిక శాస్త్రం, మరో గంట రసాయన శాస్త్రం బోధిస్తారన్నారు. విద్యార్థులలో ప్రవేశ పరీక్ష పట్ల భయం పోగొట్టి వారిని ఉత్సాహపరిచే క్రమంలో ఏప్రిల్ 25వ తేదీన ఫ్రీ ఫైనల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ను సైతం నిర్వహిస్తామని సాంకతిక విద్యా శాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా సంస్థ ఛైర్మన్ చదలవాడ నాగరాణి వివరించారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షా ఏప్రిల్ 27వ తేదీన కాగా, ఆన్‌లైన్ అప్లికేషన్‌లకు ఏప్రిల్ 5 చివరితేదీగా ఉందన్నారు.

# పెన్షన్లు సకాలంలో అందేటట్లు చూడాలి

## సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్



**విజయవాడ, మార్చి 31 (ఆంధ్రపత్రిక) :** ఎన్నికల షెడ్యూలు నేపథ్యంలో వలంటీర్ల ద్వారా పెన్షన్లు పంపిణీ నిలిపివేయడం వల్ల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి సకాలంలో వృద్దులు, మహిళలు, వికలాంగులకు పెన్షన్లు అందించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఆ మేరకు ఎన్నికల కమీషన్‌కు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేస్తూ లేఖ పంపింది. ఇందుకు గ్రామ, వార్డు సచివాలయం, రెవెన్యూ ఉద్యోగుల సేవలను ఉపయోగించుకొని గతంలోలాగానే నేరుగా పెన్షన్‌దారులకు అందించాలని కోరుతున్నది. సచివాలయాలు దూరంగా ఉన్నచోట దగ్గరలో ఉండే పంచాయతీ కార్యాలయాలు, సిబ్బందిని కూడా దీనికి ఉపయోగించుకోవాలి.

రాజకీయంగా న్యూట్రల్‌గా ఉంచి సంక్షేమ పథకాలను అందించాల్సిన వలంటీర్ వ్యవస్థను రాజకీయ అవసరాలకోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దుర్వినియోగం చేస్తున్నదని గతంలో సిపియం పదే పదే ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. దాని ఫలితంగానే ఈరోజు సకాలంలో పెన్షన్లు అందించలేని దుస్తితి ఏర్పడిరది. ఇప్పటికైనా వలంటీర్ వ్యవస్థ తటస్థంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.



విజయవాడ సమీపంలో వేసవి వేడి కారణంగా జాతీయ రహదారి-16 ఎడారిగా కనిపిస్తోంది.
ఆంధ్రపత్రిక ఫోటోలు : సి.హెచ్.విజయ భాస్కర్







ఆదివారం తాడేపల్లిలో ఈస్టర్ సందర్భంగా క్రైస్తవ భక్తులు తమ ఆత్మీయుల సమాధి వద్ద కొవ్వొత్తులను వెలిగించారు.








విజయవాడ తూర్పు నియోజకవర్గం పటమటలోని స్టెల్లా కాలేజ్ ఆడిటోరియం క్రైస్ట్ టెంపుల్ నందు ఈస్టర్ సందర్భంగా పాస్టర్ పాల్ ఇమాన్యుల్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) గారు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి గద్దె రామ్మోహన్.

aPrinted and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAY-OUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com